అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 220 | 19-09-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

# సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ





**తెలంగాణ విద్యార్థులకు సహకారం ఇస్తామని హామీ**

భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతి పదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు.

వార్త 2లో

## ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

- ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
- ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
- కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ



కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు.

వార్త 2లో

## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం




- రాహుల్ విమర్శలను ఖండించిన ఇసి
- అబద్దాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం
- రాహుల్ విమర్శలపై మండిపడ్డ బిజెపి నేతలు

ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది.

వార్త 2లో



వార్త 2లో

## కొడుకు పెళ్లి రిసెప్షన్ రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

- రైతుల సంక్షేమం కోసం 2 కోట్లు ఇవ్వాలని నిర్ణయం
- సిఎం రేవంత్‌ను కలిసి చెక్ అందచేసిన బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఉదారత చాటుకున్నారు. రైతుల సంక్షేమం కోసం రెండుకోట్లు విరాళంగా ఇచ్చారు. దీనిని చెక్కు రూపంలో సిఎం రేవంత్ రెడ్డికి అందించారు.



## నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం

2 లో..

పార్టీ మారడం, రాజీనామా చేయడం అంటూ రూమర్స్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ

## నేపాల్ శాంతి స్థాపనకు మద్దతు

నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు.



2 లో..



వార్త 2లో

## రాగల మూడు రోజులు భారీ వర్షాలు

## అభాగ్యుల కన్నీళ్లు తుడవలేని ప్రభుత్వం

**ఇటీవలి ప్రమాదాలపై**

**కెటిఆర్ ఆగ్రహం**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అభాగ్యుల కన్నీళ్లు తుడవలేని అమానవీయ సర్కార్ ఇది అని కేటీఆర్ విమర్శించారు. అది ఎస్ఎల్‌బీసీ సొరంగం అయినా, సిగాచీ పరిశ్రమ అయినా, హైదరాబాద్ వరదలయినా, ప్రతి చోటా అదే నేరపూరిత నిర్లక్ష్యం, అదే చేతగానితనం అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరద నీటి నాలాల్లో ముగ్గురు గల్లంతై నాలుగు రోజులు దాటినా కాంగ్రెస్ సర్కార్ చేష్టలుడిగి చూస్తుందని మండిపడ్డారు. ప్రాణాలు ఎలాగూ కాపాడలేరు.. దురదృష్టవశాత్తూ ఎవరైనా మరణిస్తే కనీసం పార్థివదేహాలు అయినా వెలికితీయలేని అసమర్థ ప్రభుత్వం ఇది! అభాగ్యుల కన్నీళ్ళు తుడవలేని అమానవీయ సర్కారు ఇది! అని కేటీఆర్ విమర్శించారు.

# సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

### రాహుల్ విమర్శలను ఖండించిన ఇసి

### అబద్దాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం

### రాహుల్ విమర్శలపై మండిపడ్డ బిజెపి నేతలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారని ఈసీ వెల్లడించింది. ఇలా తొలగంపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. రాహుల్‌కు రాజ్యాంగం, చట్టం అర్థం కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలకు, ఓటర్లకు అవమానం. ఆయన బాంబు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. ఆ బాంబ్ ఇలాగే ఉంటుందా..? వాళ్లు ఓటమిని చవిచూస్తున్నారు. ఈ సమయంలో వారు చేయాల్సింది దానిని అంగీకరించడం. కష్టపడి మీ స్థాయికి వస్తామనేలా వారి మాటలు ఉండాలి. అంతేకానీ దానికి బదులుగా వారు కోర్టుల జోక్యాన్ని కోరుకుంటున్నారు. లేకపోతే వేరొకరిపై నిందలు వేస్తున్నారని దిల్లీ మంత్రి మజీందర్ సింగ్ సిర్సా మండిపడ్డారు. బంగ్లాదేశ్, నేపాల్ తరహా అశాంతి భారత్‌లో సృష్టించాని రాహుల్ భావిస్తున్నారని కమలం పార్టీ నేత అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు 90 ఎన్నికల్లో ఓటమి చవిచూసిందని, దాంతో ఆయన అసహనం రోజురోజుకూ పెరుగుతోందని ఎద్దేవా చేశారు. క్షమాపణలు కోరడం, కోర్టు మందలింపులు ఆయనకు పరిపాటిగా మారిపోయాయని అన్నారు.

# సీఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

### తెలంగాణ విద్యార్థులకు సహకారం ఇస్తామని హామీ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్టను కూడా బ్రిటిష్ హైకమిషనర్‌కు సీఎం వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటిష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీ-ష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ-హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణు వర్దన్ రెడ్డి హాజరయ్యారు. విద్య, సాంకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- బ్రిటిష్ హైకమిషనర్ సీఎంకు వివరించారు. యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్‌ను కో ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు అంగీకరించారు.

# కొడుకు పెళ్లి రిసిప్షన్ రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

### రైతుల సంక్షేమం కోసం 2కోట్లు ఇవ్వాలని నిర్ణయం

### సిఎం రేవంత్‌ను కలిసి చెక్ అందచేసిన బత్తుల లక్ష్మారెడ్డి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఉదారత చాటుకున్నారు. రైతుల సంక్షేమం కోసం రెండుకోట్లు విరాళంగా ఇచ్చారు. దీనిని చెక్కు రూపంలో సిఎం రేవంత్ రెడ్డికి అందించారు. తన నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఆయన కుటుంబసభ్యులు విరాళం అందించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌ను లక్ష్మారెడ్డి కలిసి రూ.2కోట్ల చెక్ అందజేశారు. లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందించాలని సీఎంను ఆయన కోరారు. ఇటీవల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు సాయి ప్రసన్న వివాహం జరిగింది. మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే భావించారు. కానీ రిసెప్షన్‌ను రద్దు చేసుకుని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేసేందుకు ఆయన ముందుకు వచ్చారు. దీంతో వెంటనే సిఎంకు చెక్కును అందించారు. లక్ష్మారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం అభినందించారు.

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

### ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు

### ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం

### కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**




కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు- ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు- తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. కాంగ్రెస్ బూత్‌ల నుంచి ఓట్లు- తొలగించారని వివరించారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు బలమైన ఓటు-బ్యాంక్ ఉన్న బూత్‌ల నుంచి వేలాది ఓట్లు తొలగించినట్లు- వెల్లడించారు. వేరే రాష్ట్రాల ఫోన్ నెంబర్లు, నకిలీ లాగిన్‌లు ఉపయోగించి ఓటర్ పేర్లు తొలగించారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ఉపయోగించారని స్పష్టం చేశారు. ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారతదేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షానికి ఓటు- వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100 శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను. ప్రజాస్వామ్య పక్రియను ప్రేమిస్తున్నాను. నేను ఆ పక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు- తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు. గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతాంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీయజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.




# నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం

### పార్టీ మారడం, రాజీనామా చేయడం అంటూ రూమర్స్

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ

**నల్లగొండ అక్షరకలం ప్రతినిధి**

తనటే గిట్టని కొందరు వ్యక్తులు తన ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు, సామాజిక మాధ్యమాల ద్వారా అవాస్తవాలు వ్యాపింపజేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వదంతులను నమ్మొద్దని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. గుంటూరులో ఓ కార్యక్రమానికి వెళ్తూ.. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో కార్యకర్తలతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ప్రచారంపై స్పందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతు న్నానని ఇలా రకరకాల వార్తలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, పార్టీని బలోపేతం చేసేందుకు కొన్ని సందర్భాల్లో నా అభిప్రాయాన్ని బహిరంగంగా చెప్పాను. అలా చెప్తే తప్పేంటి?ఇవాళ కూడా ఓ ప్రైవేటు- కార్యక్రమానికి గుంటూరు వెళ్తుంటే.. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలవడానికి వెళ్తున్నానని వదంతులు సృష్టిస్తున్నారు. నా రాజకీయ భవిష్యత్ గురించి మీడియా సమావేశం పెట్టి చెబుతా, అప్పటి వరకు ఈ దుష్ప్రచారాలు నమ్మొద్దని తెలంగాణ సమాజాన్ని కోరుతున్నానని రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.తన పదవికి రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని లేదా కొత్త పార్టీ పెడుతున్నానని జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని ఆయన స్పష్టం చేశారు. మా కుటుంబం ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీ నేపథ్యమే ఉన్న కుటుంబం. నాకు కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే గౌరవం ఉంది. కానీ నాకు, మా కుటుంబానికి గిట్టని కొందరు వ్యక్తులు కావాలనే ఈ రకాల ప్రచారం చేస్తున్నారు. మా ప్రతిష్ట దిగజార్చేందుకే ఈ రూమర్లు సృష్టిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకే తన వ్యాఖ్యలు ఉంటాయని, తన రాజకీయ భవిష్యత్తుపై తాను చెప్పకపోతే ఇతరుల మాటలను ఎవరు నమ్మొద్దని ఆయన హితవు పలికారు.



# రాగల మూడురోజులు భారీ వర్షాలు

### పలు జిల్లాలకు

### ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

:తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. సూర్యాపేట, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని.. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. శుక్ర, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుపడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటున సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించిందని ఉందని తెలిపింది. మధ్యప్రదేశ్ మధ్య ప్రాంతాల నుంచి పశ్చిమ-మధ్య ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతం వరకు తూర్పు విదర్భ, తెలంగాణ, దక్షిణ తెలంగాణ, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటు- సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి కొనసాగుతుందని వాతావరణశాఖ వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట, హైదరాబాద్, పలు పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ముషిరాబాద్ పరిధిలోని భోలక్‌పూర్‌లో 15.5 సెంటీ-మీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

### నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్

న్యూఢిల్లీ

నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు- మోదీ వెల్లడించారు. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటు-ను రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు- ఆయన ప్రకటించారు.

# తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

## యూరియా సరఫరాలో నిర్లక్ష్యం

## కేంద్రమాజీమంత్రి వేణుగోపాలాచారి

**ఆదిలాబాద్,**

యూరియా విషయంలో స్పష్టత లేని కేంద్రం, రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం వహించిందని మాజీకేంద్రమంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రాష్ట్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నా కేంద్రం ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రకటన చేయలేదన్నారు. దీనికితోడు రాష్ట్రంలోని బిజెపి ఎంపిలు, మంత్రులు అనవసరంగా నోరు పారేసుకోవడం సరికాదన్నారు. ఇకపోతే కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపైన, హామీలపైన స్పష్టత ఇవ్వడంలో విఫలమైన కేంద్రంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. యూరియాపై ఎందుకు స్పష్టత ఇవ్వరని అన్నారు. ఇప్పుడు దేశంలో ఆహర కొరతకు, ధాన్యం రేట్లు పెరగడానికి కారణం ఎవరని అన్నారు. తెలంగాణ పండించిన ధాన్యాన్ని బేషరతుగా కొనివుంటే ఇవాళ ఇంతటి సంక్షోభం వచ్చి ఉండేది కాదన్నారు. ఇంతకాలం తాము సంయమనంతో వ్యవహరించామని అన్నారు. తమ ఎంపిలు పార్లమెంటులో పోరాడినా లాభం లేకుండా పోయిందన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. నిధుల విడుదలలో తెలంగాణకు అన్యాయం జరుగు తోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. తెలంగాణలో హుంకరిస్తున్న నేతలు ఈ నేలకు ఏం చేశారో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. అనేక విషయాల్లో కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. ఈ సమస్య తెలంగాణకు సంబంధించిందే కాదని.. దాదాపు చాలా రాష్ట్రాలకు సంబంధించిందన్నారు. ఆర్థిక సంఘం బకాయిలు, గ్రామీణాభివృద్ధి నిధులు తక్షణమే విడుదల చేయాలని కొత్త ప్రభాకర్ రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.

# మోడీకి జన్మదిన రాష్ట్రపతి శుభాకాంక్షలు

## విషెష్ తెలిపిన పులువురు నేతలు

**న్యూఢిల్లీ**

ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శుభాకాంక్షలు తెలిపారు. 'భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీజికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. మీ అసాధారణ నాయకత్వం ద్వారా దేశంలో గొప్ప లక్ష్యాలను సాధించే సంస్కృతిని పెంపొందించారు' అని ముర్ము ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.మోడీ పుట్టినరోజు సందర్భంగా కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోడీ త్యాగం, అంకితభావానికి చిహ్నమని, కోట్లాది మంది దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తారని అమిత్‌షా ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ప్రధానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలు బర్త్‌డే విషెస్ తెలిపారు. ఆయన ఆరోగ్యంగా, ఆయుష్షుతో ఉండాలని కోరుకుంటూ.. ఎక్స్‌లో పోస్టు చేశారు. ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షు తెలిపారు.

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్

## ప్రమాదంలో ఏడుగురు అక్కడిక్కడే మృతి

## ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి

**నెల్లూరు,**

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నెల్లూరు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఈఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉన్నట్లు- తెలుస్తోంది.సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు- పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు- సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేర(42), శేషం బాలవెంగ(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు. కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్టు- సమాచారం. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భద్రత చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు మంత్రి సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరిస్తూ.. సహాయక చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులకు మంత్రి రాంప్రసాద్ ఆదేశించారు. జాతీయ రహదారిపై టిప్పర్ లారీ ఢీకొని పలువురు మరణించిన వార్త తీవ్రంగా కలచివేసిందని మంత్రి మండిపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర రోడ్లు- భవనాలు, పెట్టు-బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టిప్పర్ - కారు ఢీకొని పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటు-ందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# మిథున్ రెడ్డిని కస్టడీకి అప్పగించండి

అమరావతి,

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఏ4, ఎంపీ మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించాలంటూ బుధవారం కోర్టులో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారించేందుకు ఎంపీ మిథున్ రెడ్డిని తమకు ఐదు రోజుల పాటు- అప్పగించాలంటూ సిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే మద్యం కుంభకోణంలో అరెస్టయిన ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే. మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఐఏఎస్ విశాంత్రి అధికారి ధనుంజయ్ రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలతోపాటు- గోవిందప్ప బాలాజీలకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి మాత్రం బెయిల్ మంజూరు కాలేదు. అలాగే ఎంపీగా ఉన్న తాను.. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన ఓటు- హక్కు వినియోగించుకోవాలంటూ బెయిల్ కోసం మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయనకు సైతం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- హక్కు వినియోగించుకుని.. సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి కోర్టు స్పష్టం చేసింది. ఇంకో వైపు మద్యం కుంభకోణంలో భాగంగా భారీగా నగదుతోపాటు- ఆస్తులను సైతం ప్రభుత్వ అధికారులు జప్తు చేసిన సంగతి తెలిసిందే.

# అనేక గ్రామాల్లో తొలగని బురద

## సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం

## సవాల్‌గా మారిన పారిశుద్ధ్య నిర్వహణ



**ఏలూరు,**

ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవలి వర్షాలు వరదల కారణంగా పలుప్రాంతాలు కంపు కొడుతున్నాయి. అనేక లంకగ్రామాలు, విలీన మండలాల గ్రామాలు ఇంకా బురదలోనే ఉన్నాయి.ప్రజలు దీంతో సహవాసం చేస్తూ అవస్థలు పడుతున్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి ఇటీవల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలు తున్న విషయం సుస్పష్టం. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్ధ్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి.

# మహిళలపై అకృత్యాలకు చర్యలేవీ

## కఠినంగా శిక్షలు వేస్తేనే మార్పు సాధ్యం



**అమరావతి,**

ఇటీవల నల్లగొండలో ఫోక్సో కోర్టులు రేపిస్టులకు జైలుశిక్షలు వేశాయి. సీవిత ఖైదు విధించాయి. అయితే ఇవన్నీ ఆలస్యంగానే అమలవుతున్నాయి. కఠిన శిక్షలు వెంటనే అమలు కావాల్సిన అసవరం ఉంది. ఎన్ని కఠిన చట్టాలను తీసుకుని వచ్చినా లైంగిక వేదింపులు, ప్రేమదాడులు ఆగడం లేదు. అలాగే వరుస ఘటనలు ఎపిలో ఆందోళన కలిగిస్తున్నాయి. మృగాళ్ల కారణంగా ఆడపిల్లలకు భయం కలుగుతోంది. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు మరింత క్షోభకు గురవుతున్నారు. ఇప్పుడు భయపడేలా పరిస్థితులు దాపురించాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ కఠిన చట్టాలపై ఆలోచన చేయాలి. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా చట్టాన్ని రూపొందించాలి. దీనిని నిర్ధారించే ఆధారాలున్నప్పుడు 21 రోజుల్లోనే తీర్పు ఇచ్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవాలి. మహిళలపై అత్యాచారానికి పాల్పడితే అతి త్వరగా నిందితులకు మరణశిక్ష పడేలా చట్టం తీసుకుని రావాలి ఇటువంటి కేసుల్లో నిందితులను దోషులుగా నిర్థారించే ఆధారాలున్నప్పుడు మూడు వారాల్లోగా అంటే 21 వర్కింగ్ డేస్ ల్లో తీర్పు వచ్చేలా క్రిమినల్ లా చట్టంలో మార్పులు తేవాలి.. కానీ ఇటీవలి ఘటనలు మృగాళ్లలో భయాన్ని కలిగించడం లేదని తెలిస్తోంది. ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరకారించందనో లేక తనను ప్రేమించడం లేదనో లేకపోతే..ఒంటరి అమ్మాయిలను లేదా మహిళలను లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోతున్నారు. రేప్‌లు చేయడం, హత్యలు చేయడం చాలా సులువైన పనిగా చూస్తున్నారు. మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయాలి. అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు వంటి హింసాత్మక ఘటనల్లో నేరాల విచారణకు ప్రతి జిల్లాల్లోను ప్రత్యే కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వాలు ముందుకు రావాలి. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా బాధిత మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలకు అడ్డుకట్టవేసేలా చట్టాన్ని రూపొందించాలి. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టింగ్‌లు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలి. నిజానికి ఆడవాళ్లపై అకృత్యాలు జరిగిన వెంటనే ఉపశమనం కలిగే చట్టం రావాలని తల్లిదండ్రులు, ప్రతి మహిళ, చెల్లి, ప్రతి ఇంట్లోని ఆడపిల్ల ఎదురు చూస్తోంది. ప్రభుత్వం కఠిన చట్టంతో మహిళలకు భద్రత ఇస్తోందన్న భరోసా రావాలి. అయితే చట్టాలు ఉన్నా ప్రజల్లో మార్పులు మాత్రం రావడం లేదు. దుండగులను కఠినంగా అణచివేస్తే తప్ప మహిళలకు రక్షణ ఉండదని తేలిపోయింది. కఠినంగా అణచివేత చర్యలకు ఉపక్రమించాలన్ని సర్వత్రా విజ్ఞప్తులు వస్తున్నాయి. భయం కలిగేలా పోలీసులు వ్యవహరించాలని కూడా యువతులు కోరుకుంటున్నారు.

# అప్పు ఎలా తీర్చాలనే బెంగతో పురుగుల మందు తాగిన భార్య భర్తలు...

**కొల్చారం, సెప్టెంబర్ 18 (అక్షర కలం):-**

కొల్చారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుడి నరసింహులు తండ్రి బాలయ్య వయసు 42 సంవత్సరాలు ఎస్సీ మాల వృత్తి వ్యవసాయం వారికి ఇద్దరు కూతుర్లు, ఇద్దరు కూతుర్ల వివాహాలకు సుమారుగా 5 లక్షల రూపాయలు అప్పు అయినది అట్టి అప్పులు ఎలా తీర్చాలని మృతుడు నిరుడి నరసింహులు తనలో తాను అప్పుడప్పుడు బాధపడేవాడు. గత వారం రోజుల క్రితం మృతుడు నరసింహులు మరియు అతని భార్య నీరుడి యశోద అట్టి అప్పు ఎలా తీర్చాలని బాధపడుతూ తేదీ 14 .9.2025 నాడు ఉదయం అందాజ 11:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఏదో గుర్తు తెలియని మందు తాగిన నర్సింలు అతని భార్య యశోద ఇద్దరు మందు తాగిన మంటతో అరుస్తుండగా అట్టి అరుపులు విని ఫిర్యాదుదారులకు నిరుడు బాలయ్య వెళ్లి చూసి వెంటనే చికిత్స నిమిత్తము మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి తీసుకుని వెళ్ళగా ప్రథమ చికిత్స అనంతరము వైద్యుల సలహా మేరకు గాంధీ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నీరుడి నరసింహులు బుధవారం మధ్యాహ్న సమయంలో మరణించాడు. మృతుడి భార్య యశోద గాంధీ ప్రభుత్వాసుపత్రి నందు చికిత్స పొందుతున్నది అని ఫిర్యాదుదారులకు మృతుడి తండ్రి నిరుడి బాలయ్య ఫిర్యాదు ఇవ్వగా కొల్చారం ఎస్సై మోహియుద్దీన్ కేసు నమోదు పరిచి పరిశోధన ప్రారంభించడమైనది.

# 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

చంద్రబాబు కృషి వల్లనేపెట్టుబడుల రాక

యూకే బిజినెస్ ఫోరమ్ కార్యక్రమంలో లోకేశ్

లండన్


స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు- వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు- చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు- కాబోతోంది. విశాఖలో డేటా సిటీ- నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు !

ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్టకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖాజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి. అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యు తుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహరించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గురించి మాట్లాడుతున్నారు. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదాలకు కారణం అవుతోంది. అయితే ఇది కాంగ్రెస్ హయాంలోనే పురుడు పోసుకుంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగిం చాలన్న డిమాండ్ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రను తప్పుపట్టింది. వారు బిల్లులను తొక్కిపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజానికి దివంగత సిఎం ఎన్టీఆర్ ఆనాడే గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మోడీ రాజకీయ సంస్కరణలపైనా దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయలు వృధా అవుతు న్నాయి. జీతభత్యాలు, పర్యటనలు తదితర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలకు కారణమవుతున్నాయి. పదవులు దక్కని వారంతగా గవర్నర్లుగా మారుతు న్నారు. అందువల్ల తక్షణం దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసిన వారు అవుతారు. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో చూశాం. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుంటున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్దంగా ప్రవర్తిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. అది చేసిన పాపాలకు దానిని ఎన్నిసార్లు పాతరేసినా పరిహారం తీరదు. మోడీ నేతృత్వం లోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవదన్న సంకేతాలు ఇచ్చినా, రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను వాడుకుంటోంది. అలాంటప్పుడు ఓ పక్కా వ్యవస్థను నిర్మించుకోవాల్సి ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకుని సక్రమంగా నడుచుకుని కోర్టుల ప్రమేయం లేకుండా సాగాలి. అధికార సాధనే తప్ప, ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టని నేతలు, పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం పరిహాసమయ్యే తీరుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలపడేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి



చేసిన తీరును దేశ ప్రజానీకం అసహ్యించుకుంటోంది. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లోఅత్యధిక సీట్లను పొందిన పార్టీలను కాదని అడ్డదోవన బిజెపి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడదే విధానం అమలు చేయాలని అంటున్న వారు గతంలో ఎలా నడిచారన్నది చూసుకోవడం లేదు. నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ గతంలో అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. ఎప్పటికి ఏది అవసరమో దానిని ఆచరిస్తున్నారు. కాంగ్రెస్ లాగానే తన అస్మదీయులను, తాబేదార్లను అనేక రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు గవర్నర్లుగా నియమితులై ఆ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు నెరిపారు. అవన్నీ మరచిపోయి ఇప్పుడు విమర్శలు చేసే వారు గతాన్ని తవ్వితీయాలి. గతమంతా కరెక్టా కాదా అన్న వివేచన లేకుండా ఇప్పుడు జరిగిందే తప్పు అని అనడానికి లేదు. నిజానికి ఇదంతా వ్యవస్థీ కృతంగా ఉన్న లోపం. దీనిపై చర్చించాలి. రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి. మొత్తంగా ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే పరిష్కారం కాగలదు. అందుకు ఇదే తగిన సమయం. ప్రజలకు కూడా అక్కర్లేని గవర్నర్ వ్యవస్థ ఉన్నా ఒక్కటే..లేకున్నా ఒక్కటే అని గుర్తించాలి.

## ఇవిఎంలపై ఇక అభ్యర్థుల ఫోటోలు

### వెల్లడించిన కేంద్రెన్నికల సంఘం

న్యూఢిల్లీ

ఈవీఎం మిషిన్ పై గుర్తులే కాకుండా అభ్యరథుల షోటోలు కూడా ఉండేలా చర్యలు చేపడతామని ఇసి తెలిపింది. ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతూ కొన్ని సార్లు ఒకరికి వేయాల్సిన ఓటు– మరొక అభ్యర్థికి వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనుంచి ఆ కన్ఫ్యూజన్ కు తావు లేకుండా మరింత క్లారిటీగా ఈవీఎం మిషన్లను తయారు చేస్తున్నట్లు– కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటర్ ఫ్రెండ్లీగా ఉండేలా ఈవీఎంలను తయారు చేస్తున్నట్లు– ఈసీ బుధవారం ప్రకటించింది. బ్యాలెట్ పేపర్ మరింత పెద్దదిగా ప్రింట్ చేయడంతో పాటు– అభ్యర్థుల కలర్ ఫోటోను కూడా ముద్రించనున్నట్లు– పేర్కొంది. ఈ మార్పులను బీహార్ ఎన్నికల నుంచి ప్రారంభిస్తున్నట్లు– చెప్పింది. ఎన్నికల నియమావళి, 1961 లోని రూల్ 49ఇ నింబంధనలను మారుస్తూ.. అభ్యర్థుల ఫోటోలను పెద్దసైజులో.. కలర్ లో ప్రింట్ చేయనున్నట్లు– ప్రకటించింది. ఇంతకు మందు లేయౌట్ బ్లాక్ అండ్ వైట్ లో ఉండేది. ఫోటోలు చిన్నవిగా అస్పష్టంగా ఉండేవి. ఇప్పుడు ఓటర్లకు ఎలంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు– పేర్కొంది. అదే విధంగా సీరియల్ నెంబర్ కూడా చాలా స్పష్టంగా ఇవ్వనున్నట్లు– పేర్కొంది. గతంలో ఉన్న నిబంధనల ప్రకారం.. ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై కేవలం క్యాండిడేట్స్ డీటైల్స్ ఉంటే సరిపోయేవి. అంటే అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు , సీరియల్ నెంబర్, చిన్న ఫోటో (బ్లాక్ అండ్ వైట్ లో) ఉండేది. మార్చిన నిబంధనల ప్రకారం.. బ్యాలట్ కు సంబంధించి డిజైన్, లేయౌట్ పూర్తిగా ఓటర్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నట్లు– కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ బూత్ లలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు– తెలిపింది. ఇప్పటికే గత ఆరు నెలల్లో ఎన్నికలకు సంబంధించి 28 మార్పులు తీసుకొచ్చినట్లు– చెప్పిన ఈసీ.. ఎన్నికల సరళిని సులభతరం చేసేందుకు నిబంధనలు మార్చుతున్నట్లు– పేర్కొంది. అభ్యర్థుల పేర్లతో పాటు– నోటా కూడా ఒకే ఫాంట్ లో.. లార్జ్ సైజ్ లో ప్రింట్ అవుతుందని తెలిపింది.

## తిరుపతిలో విగ్రహ వివాదం

### భూమనకు నోటీసులు ఇచ్చిన పోలీసులు

### విచారణకు రావాలని ఆదేశం

తిరుపతి

తిరుపతిలోని అలిపిరి సమీపంలో విష్ణు విగ్రహం నిర్లక్ష్యానికి గురైందంటూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యల కారణంగా ఆయనపై కేసు నమోదయింది. ఈ నేపథ్యంలో భూమన కరుణాకర్ రెడ్డికి బుధవారం అలిపిరి పోలీసులు 41 ఏ నోటీసులు జారీ చేశారు. గురువారం తిరుపతి డీఎస్పీ కార్యాలయానికి హాజరు కావాలంటూ జారీ చేసిన నోటీసుల్లో భూమనకు స్పష్టం చేశారు. అయితే కొద్ది రోజుల పాటు– తాను బిజీగా ఉంటానని ఈ సందర్భంగా పోలీసులకు ఆయన స్పష్టం చేశారు. వీలు చూసుకుని రావాలంటూ భూమనకు ఎస్‌ఐ అజిత సూచించారు. వచ్చే మంగళవారం అంటే.. సెప్టెంబర్ 23వ తేదీన తాను ఈ విచారణకు హాజరవుతానని పోలీసులకు భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేసినట్లు– తెలుస్తుంది. తిరుపతిలోని అలిపిరి సమీపంలోని ఒక విగ్రహం నిర్లక్ష్యానికి గురైందంటూ ఆయన ఇటీ–వల తీవ్ర విమర్శలు చేశారు. భూమన వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉందంటూ విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై డిప్యూటీ–ఈవో గోవిందరాజు అలిపిరి పోలీసులను ఆశ్రయించారు. దీంతో భూమన కరుణాకర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో ఆయనకు అలిపిరి పోలీసులు నోటీ–సులు జారీ చేశారు. మరోవైపు టీటీడీపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం టీటీడీ పాలక మండలి సమావేశమైంది. ఈ సందర్భంగా ఈ అంశంపై చర్చ జరిగింది. టీ–టీ–డీపై దుష్ప్రచారానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామంటూ ఆ ధార్మిక సంస్థ చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు.

## నేటినుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

### అధికారులతో సమీక్షించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

### వైకాపా ఎమ్మెల్యేలు సభకు రావాలని సూచన

అమరావతి

రాష్ట్ర నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:00 గంటలకు శాసనసభ, 10:00 గంటలకు శాసన మండలి సమావేశాలు మొదలవుతాయి. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి చీఫ్ సెక్రటరీ , డీజీపీతో పాటు– ఇతర కీలక అధికారులు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట భద్రతపై చర్చించారు. ఉభయ సభలు ప్రశ్నోత్తరాలతో ప్రారంభం కానున్నాయి. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై సభ్యులు ప్రశ్నలు వేస్తారు. ప్రశ్నోత్తరాల అనంతరం శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ సమావేశమవుతుంది. సీఎస్, డీజీపీ, ఉన్నతాధికారులతో సమీక్ష ముగిసిన అనంతరం సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు– చేయాలని అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. ఇదిలావుంటే ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి రావాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కోరారు. తమ తమ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఇదో సదావకాశంగా ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు.
అయ్యన్నపాత్రుడుగా నాకు గౌరవం ఇమ్మనట్లేదు, కానీ సభాపతి స్థానానికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత వైసీపీ ఎమ్మెల్యేలకు ఉందని గుర్తుచేశారు. సభకు వస్తే ప్రజా సమస్యలు చర్చించేందుకు అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా తిరగటం మంచిది కాదని హెచ్చరించారు. ఉదయం బీఏసీ సమావేశంలో సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై నిర్ణయిస్తామని పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సభ్యులకు సమాధానాలు సకాలంలో చేరాలని అధికారుల్ని ఆదేశించి నట్లు అయ్యన్నపాత్రుడు చెప్పారు. అసెంబ్లీ సమావేశాల్లో సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు– చేయాలని సూచించారు. ప్రశ్నోత్తరాల్లో సభ్యులకు సమాధానాలు సకాలంలో చేరాలని ఆదేశించారు. వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా తిరగటం మంచిది కాదని స్పీకర్ అన్నారు.

## అమరుల ఆశయాలను కొనసాగిస్తున్నాం

సిద్దిపేట,

: తెలంగాణ ఉద్యమం అనేది నీళ్ళు, నిధులు, నియామకాలు, ప్రతేక్య రాష్ట్రం కోసం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజల ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండాను పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. 1948 ఆగస్టు 27న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు, తెలంగాణ అమరవీరులకు జోహార్లు అని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిపి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీనం సందర్భంగా సిద్దిపేట జిల్లా వీర బైరాన్ పల్లి అమరవీరుల స్థూపం, చారిత్రాత్మక బురుజు వద్ద ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిపి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పూజల హరికృష్ణ, ఇతర ముఖ్య నేతలతో కలిసి అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది.

## తెలంగాణ పోరాటానికి చరిత్రలో ప్రత్యేకస్థానం

అమరావతి,

): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. భారత దేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్య్రం పొందినా.. ఆ ఫలాలు పొందటానికి తెలంగాణ ప్రజలకు మరో 13 నెలలు సమయంపట్టిందని గుర్తుచేశారు.. నిజాం నిరంకుశ పాలనపై భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో సాగిన పోలీస్ యాక్షన్ మూలంగా తెలంగాణకు స్వేచ్ఛ దక్కి విమోచన కలిగిందని చెప్పుకొచ్చారు.. ఈ రోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు పవన్ కల్యాణ్... ఇక, నిజాం ఏలుబడిలో రజాకార్లు ఊళ్ల మీదపడి సాగించిన అకృత్యాల వల్ల ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది.. దానికి వ్యతిరేకంగా.. రజాకార్లపై రైతాంగం చేసిన సాయుధ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు పవన్ కల్యాణ్.. రజాకార్లు చెలరేగిన తీరు, వారికి నాయకత్వం వహించిన కాసీమ్ రజ్వీ.. ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురవేస్తానని విర్రవీగిన విధానం... వల్లభాయ్ పటేల్ ఏ విధంగా కట్టడి చేసింది.. ఈ తరానికి తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు.. నిజాం పాలనపై రైతులు, సామాన్య ప్రజలు చేసిన పోరాటం తాలూకు స్ఫూర్తి నేటి తరంలోనూ ఉందన్నారు.. తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్..

## ఫ్లయాష్ టెండర్లలో అక్రమాలు

విజయవాడ,

కృష్ణ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నంలోని ఫ్లయాష్ బూడిద డంపింగ్ యార్డ్ టెండర్లలో అక్రమాలు జరిగాయని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేష్ పేర్కొన్నారు. దీని వల్ల పరిసర ప్రాంతాలు మొత్తం కలుష్య సమస్యతో అల్లాడుతుందని ఆరోపించారు. దీంతో ఆ బూడిద డంపింగ్ యార్డు సందర్శనకు వెళ్తుండగా పోలీసులు అరెస్ట్ చేసిన పీఎస్ కి తరలించారు. ఇవాళ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో భవానీపురం పోలీస్ స్టేషన్ నుంచి మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేష్ విడుదల అయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ.. వీటీ–పీఎస్‌లో ఫ్లయాష్ టెండర్లు రద్దు చేయాలని, అక్రమంగా బూడిద నిల్వ చేసి హైదరాబాద్‌కి తరలించే పక్రియను నిలిపివేయాలని మాజీ మంత్రి జోగి రమేష్ డిమాండ్ చేశారు. ఇక, ఈ బూడిద డంపింగ్ యార్డు వల్ల ఇబ్రహీంపట్నం పరిసరాల్లోని గ్రామాల్లో నీరు, గాలి కాలుష్యం బారిన పడే అవకాశం ఉంది అని వైసీపీ నేత జోగి రమేష్ తెలిపారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బ తింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్యం నుంచి సురక్షింగా ఉండాలంటే, గ్రామాలను ఆదుకోవాలి, చెట్లు–పెంచాలని కోరుతున్నాం, తక్షణమే అక్రమ డంపింగ్ ను స్వాధీనం చేసుకోకపోతే మా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. లోకల్ లారీ ఓనర్స్ ను ఆదుకునే విధంగా –టె–ండర్లు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. అలాగే, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు చెపితే మమ్మల్ని అరెస్ట్ చేస్తున్నారని జోగి రమేష్ వెల్లడించారు.

## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

### కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ది వచ్చేలా లేదు

### సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిలీ

పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు కోర్టుకు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పినట్టు– రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. దీంతో ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరరిక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. వ్యర్థ పదార్థాలను తగులబెట్టేందుకు బయోఫ్యూయెల్స్ వాడుతున్నట్టు– కూడా వార్తలు వస్తున్నాయని సీజేఐ అన్నారు. రైతులు ప్రత్యేకమైన వారే, వాళ్ల వల్లే మనకు అన్నం దొరుకుతుంది. అలాగని పర్యావరణాన్ని పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా? అని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ–మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

## కడియం శ్రీహరి వెంటనే రాజీనామా చేయాలి

హన్మకొండ,

ఎమ్మెల్యే కడియం శ్రీహరికి నీతి ఉంటే రాజీనామా చేయాలి అని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న మాజీ శాసనసభ్యుడు తాటికొండ రాజయ్యను సోమవారం హనుమకొండలోని వారి ఇంటి వద్ద అక్రమ అరెస్ట్ హౌస్ అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో వినయ్ భాస్కర్ తాటికొండ రాజయ్యను ఇంటికి వెళ్లి కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బీఆర్‌ఎస్ పార్టీ, కారు గుర్తు పై గెలిచిన కడియం శ్రీహరి పార్టీ మారడం ఏ విలువలకు నిదర్శనమని ప్రశ్నించారు. ఏ మాత్రం నైతికత ఉన్నా కడియం శ్రీహరి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ– చేయాలని డిమాండ్ చేశారు. కేవలం కడియం శ్రీహరి రాజకీయ పబ్బం గడుపుకునేందుకే పార్టీ మారాడని, నీతి వాక్యాలు వల్లించే కడియం శ్రీహరి అవినీతి చక్రవర్తి అని విమర్శించారు. బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం అవకాశమిచ్చి ఆదరించిన కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నారన్న విషయంపై ఆయన మాట్లాడుతున్న తీరు ఊసరవెల్లిని మించుతోందని ఎద్దేవా చేశారు. రాజన్న పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే హౌస్ అరెస్ట్ చేశారని అన్నారు. ఉప ఎన్నికలు వస్తే స్టేషన్ ఘన్‌పూర్ గడ్డపై గులాబీ జెండా ఖచ్చితంగా ఎగురుతుందని అన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# టీమ్ఇండియా జెర్సీ స్పాన్సర్ల లిస్ట్ విడుదల

భారత్ క్రికెట్ జట్టుకు ప్రముఖ టైర్ల తయారీ సంస్థ అపోలో జెర్సీ స్పాన్సర్?గా ఖరారైంది. అపోలో టైర్స్ జెర్సీ స్పాన్సర్ హక్కులను దక్కించుకుంది. 2028 వరకు భారత్ ఆడే మ్యాచ్‌లకు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ వ్యవహరించనున్నట్లు రీసెంట్?గా బీసీసీఐ ప్రకటించింది. ఇందుకోసం ఒక్కో మ్యాచ్‌కు రూ. 4.50 కోట్లను అపోలో టైర్స్ చెల్లించనుంది. ఈ క్రమంలో టీమ్ఇండియాకు తొలిసారి జెర్సీ స్పాన్సర్?షిప్ డీల్ ఎప్పుడు కుదిరిందో మీకు తెలుసా? అసలు భారత క్రికెట్ జట్టు జెర్సీకి తొలి స్పాన్సర్ ఎవరో తెలుసా? అలాగే ఇప్పటిదాకా ఏయే కంపెనీలు జెర్సీ స్పాన్సర్?గా వ్యవహరించాయి. ఎన్నేళ్లు స్పాన్సర్?షిప్ చేశాయి. టీమ్ఇండియాకు ప్రముఖ కంపెనీ ఐటిసి లిమిటెడ్ (%×uజ ూఅఎట్వం%) జెర్సీ స్పాన్సర్?గా వ్యవహరించింది. ఈ కంపెనీయే తొలి స్పాన్సర్ కావడం విశేషం. 1993 నుంచి 2001 వరకు దాదాపు 8ఏళ్లు ఐటిసి లిమిటెడ్ స్పాన్సర్?గా ఉంది. అప్పట్లో టెస్టుకు రూ.35 లక్షలు, వన్డేకు రూ.32 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదిరింది. ఈ భాగస్వామ్యం ఎనిమిదేళ్లు అంటే 2001 వరకు కొనసాగింది. సహారా 2001 జూన్?లో సహారా ఇండియా జెర్సీ స్పాన్సర్?గా ఎంట్రీ ఇచ్చింది. టీమ్ఇండియా జెర్సీపై దాదాపు 12ఏళ్లు సహారా పేరే ఉంది. 2010లో మళ్లీ ఈ స్పాన్సర్?షిప్ భారీ ధరకు రెన్యువల్ అయ్యింది. అంతర్జాతీయ మ్యాచ్‌కు రూ. 3.34 కోట్లు చెల్లించేలా 2010లో అగ్రిమెంట్ కుదిరింది. సహార అసోసియేషన్ సక్సెస్?ఫుల్?గా రన్ అయ్యింది. దీంతోపాటు సహారా ఇండియా సంస్థ ఐపీఎల్?నూ ఎంట్రీ ఇచ్చిది. ఐపీఎల్?లో సహారా కంపెనీ పుణే వారియర్స్ ఇండియా జట్టను సొంతం చేసుకుంది. అయితే %దీజజ×%తో వివాదాల వల్ల 2013లో అగ్రిమెంట్ ముగిసింది. 2014లో స్టార్ ఇండియా అనేక కంపెనీల నుంచి పోటీని ఎదుర్కొని, స్పాన్సర్?షిప్ రైట్స్ పొందింది. ఈ ఒప్పందం ద్వారా %దీజజ×% ద్వైపాక్షిక మ్యాచ్‌కు రూ.1.92 కోట్లు, %×జజ% మ్యాచ్?లకు రూ. 61 లక్షలు సంపాదించింది. ఈ ఒప్పందం 2017లో ముగిసింది. రెన్యూవల్ కూడా కాలేదు. ఒప్పో మొబైల్స్ చైనా స్మార్ట్‌ఫోన్ దిగ్గజం ఒప్పో మొబైల్స్ రూ.1,079 కోట్ల రికార్డు ధరకు ఒప్పందం కుదుర్చుకుంది. %దీజజ×% ద్వైపాక్షిక మ్యాచ్‌లకు రూ.4.61 కోట్లు అలాగే %×జజ% మ్యాచ్‌కు రూ. 1.51 కోట్లు అందుకుంది. అయితే, ఈ అగ్రిమెంట్ కేవలం రెండు సంవత్సరాలకే మార్కెటింగ్ స్ట్రాటజీలో కారణాలు పేర్కొంటు ఒప్పందం నుంచి మధ్యలోనే 2019లో వైదొలిగింది. భారతదేశ ఎడ్యూకేషన్ టెక్ లీడర్ బైజూస్ 2019 మధ్యలో ఎంట్రీ ఇచ్చింది. ఒప్పో కాంట్రాక్ట్ నిబంధనల ప్రకారమే బైజూస్ కొనసాగింది. ఈ అగ్రిమెంట్ మూడున్నర సంవత్సరాలు కొనసాగింది. ఇది 2023 మార్చిలో ముగిసింది. బైజూస్ సెప్టెంబర్ 2019 నుంచి మార్చి 2023 వరకు దాదాపు నాలుగు సంవత్సరాలు టీమ్ఇండియా స్పాన్సర్‌గా కొనసాగింది. భారత ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్11 మార్చి 2023లో స్పాన్సర్?గా ఎంపికైంది. 158 మ్యాచ్‌లకు రూ. 358 కోట్ల విలువైన ఈ ఒప్పందం %దీజజ×%కి ద్వైపాక్షిక మ్యాచ్‌కు రూ. 4 కోట్లు, %×జజ% మ్యాచ్‌కు రూ. కోటి చెల్లించింది. అయితే, రీసెంట్?గా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2025 ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్? చట్టం కారణంగా డ్రీమ్ 11 అగ్రిమెంట్ నుంచి తప్పుకుంది. దీంతో తాజాగా అపోలో స్పాన్సర్?గా వచ్చింది.

# అఫ్ఘానిస్థాన్‌పై విజయం సాధించిన బంగ్లాదేశ్

ఆసియా కప్ 2025లో భాగంగా గ్రూప్-బిలో అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలుపొందింది. 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్?కు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో అఫ్ఘాన్ సరిగ్గా 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.టాస్ గెలిచి బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్?కు దిగింది. బ్యాటర్లలో ఓపెనర్ తంజిద్ హసన్ తమీమ్ (52బీ 31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ చేశాడు. సైఫ్ హసన్ (30), తౌహిద్ హృదోయ్ (26), షమీమ్ హుస్సేన్ (11), జాకేర్ అలీ (12లి), నూరుల్ హసన్ (12లి), లిటన్ దాస్ (9) పరుగులు తీశారు. అఫ్ఘాన్ బౌలర్లలో రషీద్ ఖాన్, నూర్ అహ్మద్ తలో రెండు వికెట్లు, ఒమర్జాయ్ ఒక వికెట్ తీశారు.



తర్వాత 155 పరగుల టార్గెట్?తో అఫ్ఘానిస్థాన్ బరిలోకి దిగింది. రహ్మానుల్లా గుర్బాజ్ (35బీ 31 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), అజ్మతుల్లా ఒమర్జాయ్ (30బీ 16 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), రషీద్ ఖాన్ (20బీ 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), గుల్బాదిన్ నైబ్ (16), నూర్ అహ్మద్ (14), మహ్మద్ నబీ (15) పరుగులు చేశారు. 146 పరగులకే అఫ్గాన్ ఆలౌటైంది. బంగ్లాదేశ్ బౌలర్లలో ముస్తాఫిజుర్ రెహ్మాన్ 3, నసూమ్ అహ్మద్, రిషద్ హొస్సేన్, తస్కిన్ అహ్మద్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తాజా విజయంతో బంగ్లాదేశ్ 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. అయితే బంగ్లా గ్రూప్ స్టేజ్?లో అన్ని మ్యాచ్?లు ఆడేసింది. ఇక అఫ్గాన్ రెండు మ్యాచ్?ల్లో ఒక విజయం, ఒక ఓటమితో 2 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. అఫ్గాన్ సూపర్ 3కు అర్హత సాధించాలంటే గురువారం శ్రీలంకతో జరిగే మ్యాచ్?లో విజయం సాధించాల్సిందే. ఈ మ్యాచ్?లో అఫ్గాన్ నెగ్గితే, బంగ్లా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అదే శ్రీలంక నెగ్గితే అఫ్గాన్ ఇంటి బాట పడుతుంది.

తుది జట్లు

బంగ్లాదేశ్- తాంజిద్ హసన్ తమీమ్, లిట్టన్ దాస్ (కెప్టెన్, వికెట్ కీపర్), సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, జాకర్ అలీ, షమీమ్ హొస్సేన్, నూరుల్ హసన్, నసుమ్ అహ్మద్, రిషాద్ హుస్సేన్, ముస్తాఫిజుర్ రెహమాన్, తస్కిన్ అహ్మద్

అఫ్గానిస్థాన్- సెడిఖుల్లా అటల్, రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, మొహమ్మద్ నబీ, గుల్బాదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, కరీం జనత్, రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, గజన్?ఫర్, ఫజల్హాక్ ఫరూఖీ



# దుబాయిలో అమ్మాయి రూమ్‌కి వెళ్లిన హార్దిక్ పాండ్యా

టీమ్ఇండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి మరోసారి వార్తల్లో నిలిచాడు. హార్దిక్ కొత్త ప్రేమను కనుగొన్నట్లు మీడియాలో చర్చ జరుగుతోంది. అందుకు సంబంధించిన కొన్ని చిత్రాలు వైరల్ అయ్యాయి. అందులో అతను ఒక మోడల్‌తో ఉన్నాడని నమ్ముతారు. అతని ఎఫైర్ కారణంగా అతను చాలాసార్లు వార్తల్లో నిలిచాడు. ఇప్పుడు ఒక చిత్రాన్ని చూసిన తర్వాత, హార్దిక్ మోడల్ మహికా శర్మతో డేటింగ్ చేస్తున్నాడా అనే రూమర్లు వస్తున్నాయి.నిజానికి, హార్దిక్ గురించి ఈ పుకార్లు రెడ్డిట్ థ్రెడ్ తర్వాత ప్రారంభమయ్యాయి. అందులో ఒక వీడియోలో మహికా సెల్ఫీ నేపథ్యంలో ఒక వ్యక్తి, మసక ప్రతిబింబం కనిపించింది. ఇద్దరి మధ్య సంబంధం గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. హార్దిక్ ప్రస్తుతం ఆసియా కప్ 2025 కోసం టీమ్ ఇండియాతో దుబాయ్‌లో ఉన్నాడు. ఇద్దరూ



ఇంకా తమ సంబంధాన్ని ధృవీకరిస్తూ లేదా తిరస్కరించి ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కానీ మహికా శర్మ ఎవరో మీకు తెలుసా? మోడలింగ్, నటనలో తన కెరీర్‌ను ప్రారంభించడానికి ముందు మహికా శర్మ ఎకనామిక్స్, బిజినెస్‌లో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె తనిష్క్, వివో, యునిక్లో వంటి బ్రాండ్‌ల కోసం అనేక మ్యూజిక్ వీడియోలు, స్వతంత్ర చిత్రాలు, ప్రకటన ప్రచారాలలో కనిపించింది. ఆమె మనీష్ మల్హోత్రా, అనితా డోంగ్రే, తరుణ్ తహిలియాని వంటి అగ్రశ్రేణి భారతీయ డిజైనర్ల కోసం కూడా ర్యాంప్‌లో నడిచింది. 2024లో మహికాకు ఇండియన్ ఫ్యాషన్ అవార్డ్స్‌లో "మోడల్ ఆఫ్ ది ఇయర్ (న్యూ ఏజ్)" అవార్డు లభించింది. హార్దిక్ పాండ్యా గతంలో నటాషా స్టాంకోవిచ్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ ఇద్దరూ మే 2020లో వివాహం చేసుకున్నారు. ఫిబ్రవరి 2023లో హిందూ, క్రైస్తవ ఆచారాల ప్రకారం తిరిగి వివాహం



చేసుకున్నారు. జూలై 2024లో, వారు విడిపోతున్నట్లు ధృవీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ తర్వాత హార్దిక్ పేరు జాస్మిన్ వాలియాతో లవ్ రూమర్లు వచ్చాయి. కానీ ఇప్పుడు ఇద్దరూ విడిపోయినట్లు తెలుస్తోంది. విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించిన హార్దిక్-నటాషా.. "4 సంవత్సరాలు కలిసి ఉన్న తర్వాత, హార్దిక్, నేను పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నాము. మేము మా వంతు ప్రయత్నం చేసాము. ఇది మా ఇద్దరికీ ఉత్తమమైన నిర్ణయం అని మేము నమ్ముతున్నాము. ఇది మాకు కష్టమైన నిర్ణయం, ఎందుకంటే మేము కలిసి చాలా ఆనందాన్ని, గౌరవాన్ని పంచుకున్నాము. ఒక కుటుంబాన్ని సృష్టించాము. అగస్త్యకు తల్లిదండ్రులుగా ఉండటం మాకు చాలా అదృష్టం. అతను మా ఇద్దరి జీవితాలకు కేంద్రంగా ఉంటాడు. అతని ఆనందానికి అవసరమైన ప్రతిదాన్ని మేము అతనికి ఇస్తాము" అని అన్నారు.



# పాకిస్తాన్ ఆసియా కప్ నుంచి వైదొలిగిందా?

ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ తర్వాత జరిగిన 'నో హ్యాండ్‌షేక్' వివాదం చివరికి పాకిస్తాన్ టోర్నీ నుంచి వెళ్లిపోయేలా చేస్తోంది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తోంది. ఇంకా ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో ఆసియాకప్ లో భాగంగా యూఏఈతో జరగాల్సిన మ్యాచ్ కు ఆటగాళ్లు హాజరు కాలేదు. హోటళ్లకే పరిమితమయ్యారు. అయితే బహిష్కరించినట్లుగా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. సియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు %ఖూజు%లో %ు%20



ఫార్మాట్‌లో జరుగుతోంది. ఈ టోర్నీలో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, %ఖూజు%, ఒమన్, హాంకాం జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్ %ూ%లో భారత్, పాకిస్తాన్, %ఖూజు%, ఒమన్ ఉన్నాయి. సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. మ్యాచ్ తర్వాత, భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తోపాటు టీమ్ మొత్తం పాక్ ప్లేయర్లతో హ్యాండ్‌షేక్ చేయకపోవడం వివాదాస్పదమైంది. ఇది %×జజ% కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించినట్లు %ూజదీ% ఆరోపించింది. మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్ నే కరచాలనం చేయవద్దన్నారని %ూజదీ% ఆగ్రహం వ్యక్తం చేసింది. %ూజదీ ×జజ%కు ఫార్మల్ కంప్లైంట్ చేసి, పైక్రాఫ్ట్‌ను మొత్తం టోర్నీ నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఇక్కడే విషయం మరింత తీవ్రమైంది . %ూజదీ% డిమాండ్‌ను ఆమోదించకపోతే %ఖూజు%తో గ్రూప్ %ూ% మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని స్పష్టం చేసింది. దానికి తగ్గట్లుగానే పాకిస్తాన్ ఆటగాళ్లు స్టేడియానికి రాలేదు. మ్యాచ్ జరగకపోతే %ఖూజు% సూపర్ 4కు అర్హత సాధిస్తుంది. పాక్ ఎలిమినేట్ అవుతుంది. పాక్ మ్యాచ్ ఆడకపోవడం వల్ల భారీగా ఆర్థిక నష్టానికి గురి కానుంది. ఒక వేళ ఈ గ్రూప్ మ్యాచ్ ఆడితే.. పాకిస్తాన్ యూఏఈ కన్నా బలంగా ఉంది కానుక విజయం సాదించే అవకాశం ఉంది. ఆ తర్వాత మరోసారి పాకిస్తాన్ .. భారత్ తో తలపడాల్సిన పరిస్థితి వస్తుంది. దాన్ని ఎవాయిడ్ చేయడానికైనా బహిష్కరించాల్సిందేనని పాక్ నిర్ణయించుకున్నట్లుగా కనిపిస్తోంది.

# ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా స్మృతి మంధాన

భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన మరోసారి ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో ఆమె హాఫ్ సెంచరీతో ఆమె సత్తా చాటింది. మంగళవారం విడుదలైన ఐసీసీ వన్డే మహిళల బ్యాటర్స్ ర్యాంకింగ్స్‌లో ఆమె తిరిగి నంబర్ వన్ స్థానాన్ని సంపాదించుకుంది. ముల్లన్‌పూర్‌లో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో మంధాన 63 బంతుల్లో 58 పరుగులు చేసింది. కానీ ఆమె ఇన్నింగ్స్ తన జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమైంది. ఆస్ట్రేలియా సులభంగా లక్ష్యాన్ని సాధించి 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. సెప్టెంబర్ 30న ప్రారంభమయ్యే మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌నకు ముందు ప్రపంచంలోనే నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచిన మంధాన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. తొలి వన్డేలో మంధాన అర్ధ సెంచరీతో ఏడు రేటింగ్ పాయింట్లు సంపాదించింది. దీంతో ఆమె ఇంగ్లాండ్‌కు చెందిన నాట్ స్కైవర్-బ్రంట్ కంటే నాలుగు పాయింట్లు ముందుకు వచ్చింది. ఆమె రెండవ స్థానానికి పడిపోయింది. మంధానకు 735 రేటింగ్ పాయింట్లు ఉండగా, స్కైవర్-బ్రంట్‌కు 731 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. మంధాన తొలిసారిగా 2019లో ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచింది.ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో 64 పరుగులు చేసిన ఓపెనర్ ప్రతీకా రావల్ నాలుగు స్థానాలు ఎగబాకి 42వ స్థానానికి చేరుకోగా, టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ హర్లీన్ డియోల్ 54 పరుగులతో 43వ స్థానానికి చేరుకుంది. ఆస్ట్రేలియా తరఫున, ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ బెత్ మూనీ 77 పరుగులతో అజేయంగా నిలిచి మూడు స్థానాలు ఎగబాకి ఐదవ స్థానానికి చేరుకోగా, అన్నాబెల్ సదర్లాండ్ (నాలుగు స్థానాలు ఎగబాకి), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (13 స్థానాలు ఎగబాకి) తమ జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచిన మ్యాచ్‌లో అర్ధ సెంచరీలు చేసిన తర్వాత సంయుక్తంగా 25వ స్థానానికి చేరుకున్నారు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ కిమ్ గార్త్, స్పిన్నర్ అలానా కింగ్ వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక్కొక్క స్థానం ఎగబాకి నాలుగు, ఐదవ స్థానాలకు చేరుకున్నారు.



## గ్రామ సభలో లొల్లి లొల్లి .. కార్యదర్శిని నిలదీసిన ప్రజలు



మంగపేట, సెప్టెంబర్ 18 ( అక్షర కలం )

: మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన కమలాపురంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి యాకయ్య లేకుండానే గురువారం నిర్వహించిన సాధారణ గ్రామ సభ లొల్లి లొల్లి నడుమ ముగిసింది. కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి చెన్న రంజిత్ కుమార్ నిర్వహించిన గ్రామ సభలో గ్రామంలోని పలు సమస్యలపై ప్రజలు పంచాయతీ కార్యదర్శి చెన్న రంజిత్ కుమార్ ని నిలదీశారు. గ్రామంలో అభివృద్ధి పనులు నామ మాత్రంగా చేసి నాయకులు అధికారులు నిధులు దోచుకుంటున్నారని ప్రజలు ఆరోపించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వాహణ, మంచినీటి సరఫరా, వీధి దీపాలపై గ్రామ సభలో చర్చించారు. బిల్ట్ కంపెనీ , చికెన్ సెంటర్ నిర్వాహకులు గ్రామ పంచాయతీకి బకాయి పడ్డ పన్నులను వసూలు చేయాలని గ్రామ సభకు వచ్చిన వారు అధికారులను నిలదీయడంతో బిల్ట్ కంపెనీ , చికెన్ సెంటర్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి బకాయిలు వసూలు చేయాలని తీర్మానం చేశారు. బిల్ట్ కంపెనీ పన్ను బకాయిలు చెల్లించకపోతే బిల్ట్ మెయిన్ గేటు ముందు డప్పు కొట్టాలని గ్రామ సభకు వచ్చిన వారు పంచాయతీ కార్యదర్శి చెన్న రంజిత్ కుమార్ ను నిలదీయడంతో గ్రామ పంచాయతీకి రావాల్సిన ఆదాయాన్ని వదులుకునేది లేదని, నోటీసు ఇచ్చిన అనంతరం బిల్ట్ కంపెనీ పన్ను బకాయులు చెల్లించని ఎడల బిల్ట్ మెయిన్ గేటు ముందు డప్పు కొడతామని హామీ ఇచ్చారు. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని తగిన ఏర్పాట్లు చేయుటకు, గ్రామంలో అంతర్గత రోడ్లను, సైడ్ కాలువలను శుభ్ర పరచడం, శిథిలమైన వాటర్ ట్యాంక్ ని తొలగించి నూతన ట్యాంక్ నిర్మాణం తగిన నిధులతో అభివృద్ధి చేయుటకు గ్రామ సభ ద్వారా ఏకగ్రీవముగా తీర్మానించి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్

మంగపేట, సెప్టెంబర్ 18 ( అక్షర కలం ) :



మంగపేట ఇంచార్జి ఎంపీడీవోగా పొదిళ్ల శ్రీనివాస్ గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు మంగపేట ఎంపీడీవోగా ఉన్న బి.బద్రు నాయక్ ను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ( డీఆర్డీఏ ) కు అటాచ్ చేస్తూ అదే విధంగా మంగపేట ఎంపీఓ గా విధులు నిర్వహిస్తున్న పొదిళ్ల శ్రీనివాస్ కు మంగపేట ఇంచార్జి ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగిస్తూ ఈ నెల 16న జడ్పీ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో గురువారం పొదిళ్ల శ్రీనివాస్ మంగపేట ఇంచార్జి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన పొదిళ్ల శ్రీనివాస్ కు ఎంపీడీవో ఆఫీస్ ఉద్యోగులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొదిళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, మండల ప్రజల సహకారంతో తన పరిధిలో ఉన్నంత వరకు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

## పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం

మంగపేట, సెప్టెంబర్ 18 ( అక్షర కలం ) :



స్వస్తి నారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ తుమ్మ స్వప్నిత , డాక్టర్ అఖిల, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ గోపగాని తరుణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో 0 నుండి 12 సంవత్సరాల వయస్సు గల 280 మంది పిల్లలకు స్పెషలిస్ట్ డాక్టర్‌గా విచ్చేసిన ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సునీత వైద్య పరీక్షలు నిర్వహించారు. కస్తూర్బా బాలికల విద్యాలయంకు చెందిన స్టూడెంట్స్ కు ఋతు, పోషకాహార, ఇతర విషయాలపై సదస్సు నిర్వహించారు.

## భూ భారతి చట్టం అమలు లో భాగంగా సాదా బైనామా ధరఖాస్తు లను పరిశీలించి నోటీసులు జారీ చేయాలి.. జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు

సూర్యాపేట సెప్టెంబర్ 18 అక్షర కలం :




గురువారం ఆర్డీఓ లతో, తహసీల్దార్లతో రెవిన్యూ అంశాలపై వెబెక్స్ ద్వారా అదనపు కలెక్టర్ వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం జూన్,2 2014 కు ముందు సాదా కాగితం ద్వారా కొనుగోలు చేసి 2020 అక్టోబర్ లో మీ-సేవ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసి వుండి, గత 12 సంవత్సరాలుగా భూమిని సాగు చేస్తున్న వారివి మాత్రమే పరిశీలించాలని ఆదేశించారు. తహసీల్దార్లు రెవిన్యూ గ్రామాల వారీగా దేవదాయ, వక్ఫ్,ఇరిగేషన్, రోడ్లు,ఇంకా వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ భూముల వివరాలతో కూడిన 22- ఏ రిజిస్టర్ ను త్వరగా సమర్పించాలని, అలాగే అన్ని రకాల ప్రభుత్వ భూములను జియో ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా సర్వే చేసి అక్షాంశాలు, రేఖాంశాలతో కూడిన సరిహద్దులతో భూమి పటం తయారు చేయాలని సూచించారు. ఈ విడియో కాన్ఫిరెన్స్ లో ఆర్డీఓ లు, తహసీల్దార్ లు, ఈ సెక్షన్ సూపరిటీడెంట్ సాయి గౌడ్, డి టి వేణు,అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.




# 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన...







## .- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.....

మెదక్, సెప్టెంబర్ 18(అక్షర కలం):-

మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలోని పిహెచ్సి లో నిర్వహిస్తున్న స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించి,వైద్య సౌకర్యాలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన కుటుంబమే దేశ సంక్షేమం అని అన్నారు.మహిళలు తమ కుటుంబం బాగుండాలని నిరంతరం సేవలందిస్తూ తన ఆరోగ్యం పై అశ్రద్ధ చూపుతున్నదని, అటువంటి మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేశవ్యాప్తంగా మహిళలకు పెద్దపీట వేస్తూ స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కు రూపకల్పన చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని, కుటుంబం సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.మహిళలు తన కుటుంబమే పరమావధిగా పెట్టుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోకపోవడం తో జన్మించే శిశువులు ఆరోగ్యవంతులుగా ఉండకపోవడం జరుగుతున్నదని, శిశువులను సంపూర్ణ ఆరోగ్యం గా తీర్చిదిద్దేందుకు మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటేనే దృఢంగా ఉంటారని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని చూడగలుగుతామన్నారు. అందుకోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టి యాక్షన్ ప్లాన్ రూపొందించి ఆరోగ్యవంతమైన సమాజం కొరకు శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది అన్నారు.ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజులు పాటు ప్రతి వైద్య కేంద్రంలోనూ నిరంతరం సేవలందించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య సేవలను ప్రతి మహిళ తప్పనిసరిగా వినియోగించుకొని సమాజానికి సంపూర్ణ ఆరోగ్యవంతమైన శిశువును అందించాలని కోరారు.మహిళా శిశు ఆరోగ్యం కొరకు 14 రకాల సేవలు ఈ మెగా శిబిరం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన శిశువు ను అందించేందుకు తీసుకోవలసిన పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పో ట్రేడ్ షో పోస్టర్ ఆవిష్కరణ

### తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ

నల్లగొండ, సెప్టెంబర్ 18 (అక్షర కలం ) ప్రతినిధి :

గౌరవనీయులు గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఫోటో గ్రాఫర్లు ఫోటోగ్రఫీలో ఇప్పుడు వస్తున్న వినూత్న టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి ఫోటోగ్రఫీలో కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఇటువంటి ఎగ్జిబిషన్లు ఎంతో గానో దోహదం చేస్తాయి, ఫోటోగ్రఫీలో నూతన టెక్నాలజీతో రోజురోజుకు శరవేగంగా వస్తున్న టెక్నాలజీని, అందిపుచ్చుకొని ఈ వృత్తినే



కొనసాగిస్తూ తమ కుటుంబాన్ని పోషిస్తున్న ఫోటోగ్రాఫర్స్ అందరికీ ,ఈ ఎగ్జిబిషన్ ద్వారా కొత్త విషయాలను కొత్త టెక్నాలజీలను తెలుసుకోవడానికి రాష్ట్ర అసోసియేషన్ నాయకత్వంలో ఏర్పాటు చేయడం చాలా శుభ పరిణామ విషయమని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు గంధం రూపేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ మన ఫోటోగ్రాఫర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ సార్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఫోటో ఎక్స్పో లో,ఫోటో ట్రేడర్లను రాష్ట్ర ఫోటోగ్రఫీ సోదరులందరికీ సమన్వయం చేసుకుంటూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఫోటో ట్రేడ్ షోను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. పట్టణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కంభంపాటి రవి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు రోజు రోజుకి ఫోటోగ్రఫీలో వస్తున్న టెక్నాలజీని తెలియపరచడం కోసం రాష్ట్ర నాయకత్వం ఫోటోగ్రఫీ ట్రేడర్లతో మాట్లాడి వర్క్ షాపులను నిర్వహించడం చాలా సంతోషదగ్గ విషయం. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్క ఫోటోగ్రఫీ రంగ సోదరులు సద్వినియం చేసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి సామల వెంకటేశ్వర్లు, నల్లగొండ పట్టణ ఫోటో %ఁ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దాసపత్రి జనార్ధన్, కోశాధికారి పెరిక నాగరాజు, గౌరవ సలహాదారులు సామనబోయిన రాము,కలగోని సప్తగిరి, వర్కింగ్ సెక్రటరీ కలగొని ధనుంజయ గౌడ్ ,ఉపాధ్యక్షులు సయ్యద్ కలియుముల్లా, పల్లా వెంకటరెడ్డి, బుక్క రాజేష్, శ్రీరామదాసు గోపి, సహాయ కార్యదర్శి బెజ్జంకి రవి, బిత్ర గణేష్, వల్లకీర్తి ప్రవీణ్ కుమార్.మీడియా కార్యదర్శులు చిందాల చైతన్య,మామిడి సాయి, ముచ్చర్ల విజయ్ కుమార్ , మేడి వినోద్ కుమార్.కార్యవర్గ సభ్యులు కలగోని అనిల్, కట్ట రంజిత్ రెడ్డి, పి అశోక్, విజయ్ నాయుడు, నీలకంఠం కిరణ్. మరియు పట్టణ సీనియర్ ఫోటోగ్రఫీ సభ్యులు మాజీ అధ్యక్షులు చొల్లేటి అమరేందర్ , సంగు రాంప్రసాద్, మునుగోటి అంజిబాబు, శివమణి శంకర్, మట్టపల్లి పరమేష్, ముచ్చర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

వలిగొండ సెప్టెంబర్ 18 అక్షరకలం:

విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని,మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట లీగల్ బృందం సభ్యుడు బత్తుల గణేష్ అన్నారు.గురువారం మండల పరిధిలోని లోతుకుంట గ్రామ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో లీగల్ క్లీనిక్ ఏర్పాటు సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని,నేటి సమాజంలో బాలికల పట్ల అనేక అగాయిత్యాలు జరుగుతున్నాయని, విద్యాహక్కు చట్టం,బాల్య వివాహాలు,ఫోక్సో,బాలకార్మిక, మాదక ద్రవ్యాలు,చెడు వ్యసనాలను అరికట్టే చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు సీజ్

రామన్నపేట : అక్షర కలం, ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రోజున బాచుప్పల గ్రామ శివారులో ఉన్న వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు రామన్నపేట పోలీసులు ఉదయం ఎన్నారం గ్రామా శివారులో ఉన్న ఎక్స్ రోడ్డు వద్ద తనికి చేశారు. ఈ తనిఖీలలో ఎటువంటి అనుమతి పత్రాలు లేని రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు.తరలిస్తున్న వారిలో బాచుప్పల గ్రామానికి చెందినా బొబ్బల నాగేష్ , బొక్క మల్లారెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అన్నారు. ఏవరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మూసి వాగు నుండి ఇసుకను తరలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రామన్నపేట ఎస్సై డి. నాగరాజు హెచ్చరించారు.

## ఉన్నత విద్యా అవకాశాలను అందిపుచ్చుకోవాలి

నల్లగొండ సెప్టెంబర్ 18 అక్షర కలం :



విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు అందించే ఉన్నత విద్యా అవకాశాలను కూడా అందిపుచ్చుకోవాలని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ అన్నారు. గురువారం తెలుగు విభాగం, సత్యసాయి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో "వర్తమానంలో మన నడవడి మన భవిష్యత్ ను ఎలా నిర్ణయిస్తుంది" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సత్యసాయి సేవా సంస్థ విద్యార్థులకు అనేక ఉపకార వేతనాలు, విద్యా అవకాశాలు కల్పిస్తున్నాయని అన్నారు. వీటిని ఉపయోగించుకొని విద్యార్థులు కెరియర్ లో మరింత ముందుకు ఎదగాలని అన్నారు. ఈ వ్యాస రచన పోటీల్లో చింతోజు ఉమామహేశ్వరి, డి. రాజు, బంధారపు మాధవిలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయు. పి. నిశ్చల, షేక్ అక్సర్ లకు ప్రోత్సాహక బహుమతులు లభించాయి. ప్రథమ బహుమతి గెల్చుకున్న విద్యార్థి త్వరలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి భాధ్యులు నాంపల్లి మురళయ్యపుల్ల విశ్వేశ్వర్, కొరవి తుకారం కంచర్ల విజయ, ముషం శోభ, తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, అధ్యాపకులు ప్రభాకర్, లింగస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ క్రీడలకు ఎన్ జి కళాశాల విద్యార్థులు

నల్లగొండ సెప్టెంబర్ 18 అక్షర కలం :

నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అయిదుగురు వివిధ క్రీడల్లో సౌత్ జోన్ కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. బాలుర విభాగంలో కబడ్డీ క్రీడలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ జట్టులో పన్నెండు మందికి గాను అయిదుగురు కె. రాకేష్ బీఎస్సీ (ఎంపీసీఎస్) సెకండియర్, ఎం నాగరాజు బి ఎస్సి (ఎం ఎస్ సి ఎస్) ఫస్ట్ ఇయర్, బి బ్రహ్మా బి ఎస్ సి (బి జెడ్ సి) ఫస్ట్ ఇయర్ , కే అనిల్ బి ఏ( ఈ హెచ్ పి)ఫస్ట్ ఇయర్, కే సంపత్ బీకాం ఫస్ట్ ఇయర్ ఎంపికయ్యారని ఇంచార్జి ఫిజికల్ డైరెక్టర్ డా. మల్లేశం తెలిపారు. వీరంతా మహాత్మా గాంధీ యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని త్వరలో కర్ణాటక రాష్ట్రంలో జరిగే సౌత్ జోన్ పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పరంగి రవికుమార్, పరీక్షల నియంత్రణ అధికారి బి. నాగరాజు, ఆఫీసు సూపరిండెంటెంట్ కోటేశ్వరరావు విద్యార్థులను అభినందించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# మోడీ జీవితంపై బయోపిక్

## నటుడు ఉన్ని ముకుందన్ పోస్ట్

మలయాళం సినీ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధాని మోదీ పాత్రను పోషించనున్నారు. మోదీపై తీస్తున్న బయోపిక్‌లో అతను మోడీ రోల్ ప్లే చేయనున్నారు. అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ ఫిల్మ్‌కు మా వందే అని టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రఖ్యాత ఫిల్మ్‌మేకర్ క్రాంతి కుమార్ సీహెచ్ ఈ సినిమాను డైరెక్ట్ చేయనున్నారు. ప్రధాని మోదీ పాత్రలో నటించనున్నానని, ఈ విషయాన్ని పంచుకునేందుకు సంతోషిస్తున్నానని, మా వందే –టైటిల్‌తో ఆ ఫిల్మ్ రిలీజ్ కానున్నదని నటుడు ఉన్ని ముకుందన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవం సంధ్భంగా ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదని ఆ ఫిల్మ్‌కు ట్యాగ్‌లైన్ ఇచ్చారు. అహ్మాద్‌బాద్‌లోనే పెరిగానని, తన చిన్నతనంలో మోదీని సీఎంగా చూశానని, ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకున్నానని, ఆ సమయంలో మోదీపై తనకు ప్రత్యేక అభిమానం కలిగినట్లు– ముకుందన్ తెలిపారు. ఓ నటుడిగా ప్రధాని మోదీ పాత్రను పోషించడం పట్ల సంతోషంగా ఫీలవుతున్నానని, ఇది చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందన్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితం అసాధారణంగా సాగిందని, అయితే తాము తీయబోయే సినిమాలో మోదీని మరో కోణంలో చూపిస్తామని, తన మాతృమూర్తితో ఉన్న అనుబంధాన్ని ఆ ఫిల్మ్‌లో ఎక్కువగా ఫోకస్ చేయనున్నట్లు– నటుడు ఉన్ని ముకుందన్ తెలిపారు. ఎవరి ముందు తలవంచవద్దు అని గుజరాతీలో మోదీ చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన భాషల్లో మా వందే సినిమాను తీస్తామని, ఆ తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌చేయనున్నట్లు– ఆయన చెప్పారు. మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనకు విషెస్ తెలిపారు.



# శ్రియా వల్లనే కలసి వచ్చిందన్న తేజసజ్జా

## వందకోట్ల క్లబ్‌లో చేరిన మిరాయ్ మూవీ

యంగ్ హీరో తేజ సజ్జా నటి శ్రియా శరణ్‌పై ప్రశంసలు కురిపించారు. తనది ఈ సినిమాలో అమ్మ పాత్ర కాదు.. ఈ కథకు అమ్మ పాత్ర అని అన్నారు. ఆమె వల్లే ఈ సినిమాకు లక్ కలిసొచ్చిందన్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఆయన హీరోగా నటించిన చిత్రం 'మిరాయ్'. రితికా నాయక్ కథానాయిక. మంచు మనోజ్ కీలక పాత్ర పోషించారు. ఇటీ–వల విడులైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన విజయోత్సవాల్లో తేజ సజ్జా మాట్లాడారు. తేజ సజ్జా, మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' విజయాన్ని అందుకుంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాగా.. తొలిరోజు రూ.20 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. తమ సినిమా రూ.100 కోట్లు- సాధించడంపై తేజ సజ్జా, మంచు మనోజ్ ఆనందం వ్యక్తం చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఈ సినిమా సక్సెస్ మీట్‌ను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రేక్షకులంతా కుటుంబంతో కలిసి సినిమా చూడాలన్న ఉద్దేశంతోనే దీని టికెట్ ధరలు కూడా పెంచలేదని నిర్మాత తెలిపారు. ఈ విజయం తర్వాత తనలో మరింత బాధ్యత పెరిగినట్లు- తేజ చెప్పారు. ఈ సినిమా దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని సీక్వెల్‌లో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్ ఉంటు-ందని తెలిపారు. నిధితో ఓ ప్రత్యేక పాట చిత్రీకరించామని.. మొదటి పార్ట్‌లో వాడలేకపోయామన్నారు.








# లిటిల్ హార్ట్‌కు మహేశ్ బాబు ఫిదా

## సింజిత్...ఫోన్ ఆఫ్ చేయొద్దంటూ..పోస్ట్

చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది లిటిల్ హార్ట్స్ ఇప్పటికే ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. తాజాగా టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఈ నవ్వుల రైడ్‌కు ఫిదా అయ్యారు. చిత్రబృందాన్ని అభినందిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సంగీత దర్శకుడు సింజిత్‌ను ఉద్దేశిస్తూ ఫన్నీ కామెంట్ చేశారు. లిటిల్ హార్ట్స్.. ఆద్యంతం సరదాగా సాగే వినోదభరితమైన సినిమా. నటీనటు–లందరూ కొత్తవారే అయినా చాలా బాగా నటించారు. అద్భుతమైన నవ్వుల రైడ్ ఈ చిత్రం. సింజిత్ నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎక్కడికీ వెళ్లొద్దు బ్రదర్.. ఎందుకంటే నువ్వు కొన్నిరోజుల్లో చాలా బిజీగా మారిపోతావ్ అని అన్నారు. దీంతో పాటు చిత్రబృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహేశ్ పోస్ట్ వైరల్ అవుతోంది.




# జాన్వీ హోమ్ బౌంట్ ట్రైలర్ విడుదల

బాలీవుడ్ నటులు ఇషాన్ ఖట్టర్, జాన్వీ కపూర్, విశాల్ జేత్వా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'హోమ్‌బౌండ్'.. ఈ సినిమాకు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించగా.. కరణ్ జోహార్ నిర్మించాడు. హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు మార్టిన్ స్కోర్సెస్ (ఃశసష ÷ూ–÷ఎస॥) ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాడు. ఈ చిత్రం విడుదలకు ముందే పలు అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి ఎట్టకేలకు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చందన్ కుమార్ (విశాల్ జేత్వా), మహ్మద్ షోయబ్ (ఇషాన్ ఖత్తర్) అనే ఇద్దరు చిన్ననాటి స్నేహితులు జీవితాల కథ ఆధారంగా వచ్చింది. గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన వీరిద్దరూ మంచి జీవితం కోసం ఆరాటపడుతుంటారు.



# విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికి తీయాలని... - ఉపాధ్యాయులకు సూచించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...





**మెదక్, సెప్టెంబర్ 18(అక్షరకలం):-**

గురువారం మెదక్ మండలంలోని మంబోజి పల్లి లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న పరిసరాలను, వంటశాలను, వాటర్ సౌకర్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న అనేక రకాల శక్తి సామర్థ్యాలను వెలికి తీసి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లో ఉందని వారిని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. విద్యార్థులతో సరదాగా ముచ్చటించి పలు ప్రశ్నలను అడిగారు వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోతశెట్టిపల్లి పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం....






**కొల్చారం, సెప్టెంబర్ 18 (అక్షర కలం):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి పాఠశాలలో బుధవారం నుండి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ కె హుస్సేన్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ అడిషనల్ ఎస్పీ మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వల్ల కలిగే కార్యక్రమాలను ఆయన వివరించారు. జాతీయ భవం, క్రమశిక్షణ, శ్రమ పట్ల అవగాహన, కలుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థి దశలో నుండి ఎన్ఎస్ఎస్ వాలంటరీ ప్రయోగాన్ని , సమాజ సేవ కోసం అవగాహన , కలుగుతుందన్నారు. ఎన్ ఎస్ ఎస్ వల్ల జరిగే కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె వెంకటేశ్వర్లు ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరంలో విద్యార్థులకు కావలసిన ప్రయోగాలను. చెప్పడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్, రాజేష్, దుర్గాప్రసాద్, కారోబార్ దుర్గయ్య , గ్రామ పెద్దలు, పాల్గొన్నారు. వారికి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లు, కే నాగేందర్ పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ...

**నర్సాపూర్, సెప్టెంబర్ 18( అక్షర కలం):-**

ప్రపంచంలో ఎక్కడైనా పూలతో పూజ చేయడం ఆనవాయితీ అయితే..మన తెలంగాణా లో పూలను పూజించే సాంప్రదాయకమైన పండగ బతుకమ్మ పండుగ అని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా హైదరాబాద్ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ అని...కుల మత వర్గ భేదాలు లేకుండా పది రోజులు జరుపుకునేటటువంటి పండగ బతుకమ్మ పండగ అని అన్నారు,పూలను పూజించి ప్రకృతిని ఆరాధించి పసుపు ముద్దని చేసి నిండు మనస్సుతో గౌరమ్మను కొలిచే నిండైన వేడుక మన బతుకమ్మ పండగ అని,తెలంగాణా ఉద్యమ సమయంలో ప్రతీ ఒక్క మహిళ పాల్గొని బతుకమ్మ ఆడుతూ ఆటపాటల్లో బోనాల ఎత్తుకుని మన తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం తో దేశ విదేశాల్లో గుర్తింపు రావడం జరిగిందన్నారు, గత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా డిక్లర్ చేశారని అన్నారు.



# ప్రజా ఉద్యమ నాయకుడు, పోరాట యోధుడు ఎస్ డి జియావుద్దీన్

**సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం.....**

**ఉత్తమ ఉపాధ్యాయుడు, నిజాయితీపరుడు జియావుద్దీన్ సార్ ॰ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.....**







**అక్షరకలం/పాలేరు:**

ఉపాధ్యాయ ఉద్యమ సారథి, యుటిఎఫ్ ఉద్యమంలో చెరగని ముద్ర వేసిన జియావుద్దీన్ ॰ మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి.... నిజాయితీ, నిస్వార్థ,నిగర్వి జియావుద్దీన్ సార్॰ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్.... పాలేరు నియోజకవర్గ సిపిఎం ఉద్యమంలో తిరుగులేని ముద్ర॰ పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్.... జియావుద్దీన్ వారసత్వాన్ని నిలబెడతాం॰ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ఐద్వా నాయకురాలు చింతల మౌనిక, ఎస్డి జావిద్... ఎస్ జి జియావుద్దీన్ సంస్కరణ సభలో వక్తలు.... ప్రజా ఉద్యమాల నాయకుడు, ఉపాధ్యాయ ఉద్యమ సారథి ఎస్ డి జివుద్దీన్ అని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు.... స్థానిక సుబ్లేడ్ గ్రామంలో ఎస్డి జియావుద్దీన్ సంస్మాన సభ కు సిపిఎం పార్టీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శీను అధ్యక్షత వహించగా, ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న తమ్మినేని వీరభద్ర0 మాట్లాడుతూ జియావుద్దీన్ తన జీవితకాలం గిరి పుత్రుల కోసం సర్వే చేశారని, తన పదవీ విరమణ తర్వాత సిపిఎం పార్టీలో పనిచేసి, ప్రజా ఉద్యమాలు నిర్మించారని ఆయన అన్నారు. జియావుద్దీన్ జీవితం నేటి యువతకు ఆదర్శమని , జియావుద్దీన్ ఆశయాలు ముందుకు తీసుకుపోతామని అన్నారు. ఈ సందర్భంగా హాజరైన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడు, సామాజిక కారుడు, నిజాయితీపరుడు జియావుద్దీన్ అని అన్నారు. ఆయన మరణం సుబ్బ లేడు గ్రామం , సిపిఎం పార్టీకే కాక అందరి ప్రజలకు తీరని లోటు అన్నారు.. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ జియావుద్దీన్ సార్ నిజాయితీపరుడు,నిగరవి, నిస్వార్థపరుడు అని ఆయన చూపించడం వాటిలో చివరిదాకా నడవాలని అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో తిరుమలాయపాలెం మండలంలో జియావుద్దీన్ సిపిఎం పార్టీకి వెళ్ళలేని కృషి చేశారని, ఈ నియోజకవర్గంలో ఆయన చెరగని రగని ముద్ర వేశారని అని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ జియావుద్దీన్ వరసత్వాన్ని నిలబెడతామని, ఆయన ఏ సిద్ధాంతం కోసమైతే చివరిదాకా పనిచేశారు, ఆ సిద్ధాంతం కోసమే చివరిదాకా పనిచేస్తామని ఆయన వరుసతో నిలబెడతామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శ్రీను, ఐదవ నాయకురాలు చింతల మౌనిక మాట్లాడుతూ భవిష్య ఉద్యమాలు జియా గారి ఆదర్శంతో పని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ జనరల్ మేనేజర్,జియావుద్దీన్ కుమారుడు ఎస్ డి జావిద్ మాట్లాడుతూ మా నాన్నగారి ఆశయాలు ముందుకు తీసుకెళ్తామని, చివరి వరకు సిపిఎం పార్టీలో కొనసాగుతామని తెలియజేశారు. ఈ సంస్మరణ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందులు రాజేంద్రప్రసాద్, గొర్రెపాటి రమేష్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజా పందా మండల కార్యదర్శి సోమనమైన వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్, టిడిపి, ఎమ్మార్పీఎస్ , బి.ఎస్.పి మండల అధ్యక్షులు, ఇతర పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నిరంతర కృషితో మెరుగైన ఫలితాలు సాధ్యం....

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఒకసారి చేసిన పొరపాట్లను మరోసారి పునరావృతం చేయవద్దు**

**ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సన్నద్ధం కావాలి**

**ఖమ్మంలో నిట్, ఐఐటీ విద్యార్థినుల కొరకు తొలి మైనారిటీ సొసైటీ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్**

**ఖమ్మం టి.జి.ఎం.ఆర్.జె.సి. బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

విద్యార్థులు నిరంతరాయంగా కృషి చేస్తే మెరుగైన ఫలితాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం రాపర్తి నగర్ లోని టి.జి.ఎం.ఆర్.జె.సి బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. కాలేజ్ లో లైబ్రరీ, పాఠ్యపుస్తకాలు, తరగతి గదులను తిరుగుతూ సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినీల తల్లిదండ్రులతో కలెక్టర్ ముచ్చటించారు. పిల్లలకు విద్యావసరాలను కల్పించామన్నారు. విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించి, వారికి ప్రేరణనిచ్చేలా తన జీవిత అనుభవాలను కలెక్టర్ పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో విద్యార్థినుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ చాలా క్లిష్టమైన దశ అని, మన భవిష్యత్తు ఇంటర్ పై ఆధారపడి ఉంటుందని, తన జీవితంలో కూడా ఇంటర్ దశలో బాగా రాణించడం వల్ల బిట్స్ పిలానీ లో సీటు వచ్చిందని, తర్వాత సివిల్స్ రాయడం జరిగిందని అన్నారు. ఇంటర్ లో బాగా చదివితే మంచి కెరియర్ లభిస్తుందని అన్నారు. డిగ్రి, ప్రొఫెషనల్ కోర్సులు చదివేందుకు మంచి కళాశాలలో సీటు సంపాదించడం చాలా ముఖ్యమని అన్నారు. పోటీ పరీక్షలో రాణించి మంచి కళాశాలలో సీటు సంపాదిస్తే నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, మంచి వాతావరణం లభిస్తుందని, మన సామార్థ్యాన్ని పూర్తి స్థాయిలో బయటకు తీసుకొనిరావచ్చని అన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ద్వారా నీట్, జేఈఈ పోటీ పరీక్షలు రాసేందుకు నాణ్యమైన శిక్షణ మంచి నైపుణ్యం కల్గిన అధ్యాపకులు అందించడం జరుగుతుందని, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా బోధన ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల స్టడీ మెటీరియల్స్ అందిస్తామని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షల్లో రాణించాలంటే మనపై మనకు అపార నమ్మకం ఉండాలని, ఏ సందర్భంలో కూడా అపనమ్మకం దరిదాపుల్లోకి రానివ్వద్దని అన్నారు. సక్సెస్ కు షార్ట్ కట్స్ ఉండవని, కష్టపడితేనే మన లక్ష్యాలను మనం చేరుకోవచ్చని అన్నారు. మనం ఒత్తిడి తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యం కాదని, పరీక్షలకు బాగా ప్రిపేర్ అయి ఒత్తిడినీ దూరం చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజూ ఏ సబ్జెక్టు ఎంత చదవాలి అనే అంశం ముందుగా ప్రణాళిక తయారు చేసుకొని దానిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. జీవితంలో విజయాల కంటే మనం వైఫల్యాల నుంచి ఎక్కువ నేర్చుకుంటామని,ఒకసారి చేసిన పొరపాటు మరోసారి పునరావృతం కాకుండా జాగ్రత్త పడితే మంచి విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు. మనం ఇతరులతో ఎప్పుడూ పోటీ పడవద్దని, గతంలో మనకు వచ్చిన ఫలితాల కంటే మెరుగ్గా రాణించేందుకు కృషి చేయాలని, ప్రతి రోజూ ఫ్రెష్ గా స్టార్ట్ చేయాలని,పాత విషయాలను, వైఫల్యాలను ఆలోచిస్తూ సమయం వృధా చేయవద్దని అన్నారు. వైఫల్యాలతో మన ప్రయత్నాలను ఆపవద్దని, తన జీవితంలో కూడా 5వ ప్రయత్నంలో ఐఏఎస్ కు సెలక్ట్ కావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు**



**హైదరాబాద్ సెప్టెంబర్ 18 అక్షర కలం :**

ఉస్మానియా యూనివర్సిటీ కళాశాల వద్ద ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల వద్ద కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు సంబరాలు నిర్వహించారు. ఓయూలో పని చేసే కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కను నాటారు. కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ రానున్న రోజుల్లో మరింత ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కొత్తపల్లి తిరుపతి ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పుట్టడం ఆ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో దరువు రమేష్, రాజేందర్, చరణ్, సంజయ్, కుమార్, రమేష్, శ్రీనివాస్, కరుణాకర్, రాము, నరేష్, సంతోష్, శివ, కుమార్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.





అక్షరకలం

# సమిష్టిగా పర్యావరణ మార్పులను ఎదుర్కొందాం

**భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ మహాపాత్ర**

**ఉద్యానరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావం పై జాతీయ సదస్సులో పిలుపు**

**జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరు**







హైదరాబాద్,సెప్టెంబర్ 18 అక్షర కలం:



పొంచి ఉన్న పర్యావరణ మార్పులను సమిష్టిగా ఎదుర్కోవాలని అప్పుడే మానవాళిని వ్యవసాయ, ఉద్యాన రంగాలను కాపాడుకోగలమని భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ మహాపాత్ర అన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతంగంపై పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పర్యావరణ మార్పులు కేవలం రైతాంగాన్ని, ప్రజలనే కాకుండా వాతావరణ శాఖను సైతం ఇబ్బంది పెడుతుందని అందుకు దీటైన వ్యూహాలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విద్యాలయం, ఉద్యాన శాఖ, నాబార్డ్, ఎర్త్ సైన్సెస్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉద్యానరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావం అనే అంశంపై ములుగులోని ఉద్యాన విశ్వవిద్యాలయం వేదికగా 18, 19 తేదీలలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వాతావరణ అంచనాలు ప్రస్తుతం 40 నుంచి 50% మాత్రమే ఉన్నాయని మల్టీ ఫోర్కాస్ట్ మోడల్స్ తో దీన్ని అధికమిస్తామని ఆయన అన్నారు. మారుమూలలలో ఉన్న చిన్న, సన్నకారు రైతుకు సైతం ఈ మార్పుల ప్రభావం తట్టుకునే తరుణోపాయాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. పూర్తిస్థాయి పర్యావరణ మార్పులు ప్రస్తుతం కనిపిస్తున్నాయని అనుగుణంగా సాగులో మార్పులు, తగిన విధానాలు, పంటల ఎంపికలలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్లోబల్ యాక్షన్, లోకల్ ప్రొడక్షన్ పద్ధతిలో పంటల సాగు జరగాలని కోరారు. పర్యావరణ మార్పులు, వాతావరణానికి సంబంధించిన ప్రతి చిన్న అంశాన్ని ఎప్పటికప్పుడు దేశంలోని ప్రతి పౌరునికి అందేలా చూడాలని తెలిపారు. పర్యావరణ మార్పులను తట్టుకొని నాణ్యత, అధిక దిగుబడి నిచ్చే పంట రకాల వైపు పరిశోధనలు ముమ్మరం చేయాలి. ప్రతి వ్యక్తికి పర్యావరణ మార్పుల్లోని ప్రతి అంశాన్ని అర్థమయ్యేటట్టు అందించే ప్రయత్నం భవిష్యత్తులో జరగాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన అన్ని పరిశోధనలు, విద దేశ ఆహార భద్రత కోసమే జరిగాయని, దేశ పోషక భద్రత కోసం అందరు పని చేయాలని అందుకు తగిన విధివిధానాలు రూపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి, అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమిషనర్ ఎం.రఘునందన్ రావు అన్నారు. ఈ లక్ష్యానికి పర్యావరణ మార్పులు అడ్డుగా ఉన్నాయని, పరిష్కరించే ప్రయత్నాలు చేయాలని కోరారు. వాతావరణ శాఖ, సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. పర్యావరణ ఉద్యానరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు అవకాశం ఉన్న ప్రతి సాంకేతిక, పరిశోధన అంశాన్ని రైతులకు చేరవేసేందుకు %శ్రీ% సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం, ఉద్యాన శాఖ, విశ్వవిద్యాలయం కలిసి రైతులకు ఎప్పటికప్పుడు చేదోడు వాదోడుగా ఉండి పర్యావరణ పర్యావరణ మార్పుల ప్రభావాన్ని జయిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో నిపుణులు రూపొందించిన ఇంట్రడక్టరీ అగ్రికల్చర్ మెటీరియాలజీ అనే టెక్స్ట్ బుక్ ను, బుక్ ఆఫ్ అబ్స్ట్రాక్ట్ ను ప్రముఖులు విడుదల చేశారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ కే ఉదయభాస్కర్, బోర్లాగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఏషియా రీజనల్ ప్రోగ్రాం లీడర్ డాక్టర్ ప్రమోద్ కుమార్ అగర్వాల్, వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ భగవాన్, ప్రముఖ వాతావరణ శాఖ, ఉద్యాన ఉద్యాన నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు చలో హైదరాబాద్

## లంబాడీల ఆత్మగౌరవ సభకు తరలి రావాలి

**బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:




ఖమ్మం: ఓయూ విద్యార్థుల, లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 19న శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ సభకు ఖమ్మం జిల్లా నుండి బంజారా బిడ్డలు భారీగా తరలి రావాలని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ సభతో రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ప్రతి ఇంటికొక వ్యక్తి తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌టిల మధ్య కొంతమంది చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎంఎల్‌ఏ తెల్లం వెంకట్రావ్‌పై చర్యలైనా తీసుకోవాలి లేదా సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను వెంటనే ఉపసంహరించుకునేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక జాతిపై ఘోరాతిఘోరమైన ఆరోపణలు జరుగుతుంటే ముఖ్యమంత్రి స్పందించకుండా చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. అందుకే ప్రతి తండాలో, ప్రతి గ్రామంలో బంజారాలను మేల్కొలిపేందుకు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే చొరవ తీసుకుని ఈ సున్నితమైన సమస్యను పరిష్కరించకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఓట్లు మావి, సీట్లు మీవా అంటూ ప్రశ్నించారు. అందుకే తాము ఉద్యమ బాట పట్టామని, అందులో భాగంగా జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఈ నెల 28న మానుకోటలో జరుగనున్న సభనూ జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ధరావత్ వీరన్న, ధరావత్ ప్రసాద్, ధరావత్ ఉపేంద్రమ్మ, భూక్యా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య బన్న అయిలయ్యకు ‘మనకాలపు జాషువా’ సాహిత్య పురస్కారం

**- 28న ఖమ్మంలో ప్రదానం**

**- జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముహ్వా శ్రీనివాస్ రావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు**

ఖమ్మం:



ఆచార్య బన్న అయిలయ్యకు ‘ మనకాలపు జాషువా’ సాహిత్య పురస్కారాన్ని ఈ నెల 28న అందజేయనున్నట్లు జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మువ్వా శ్రీనివాస రావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . ఖమ్మంలోని జెడ్పీ సమావేశం మందిరంలో 28న సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి గిరజా మనోహర్ బాబు, ఆచార్య వై. చిన్న అప్పయ్య, డాక్టర్ బి. రాములు, ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఇంకా ఈ సభకు కొత్తపల్లి గురుప్రసాద్, పంజాల ఐలయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, పురిమళ్ళ సునంద, డాక్టర్ బాలు నిర్మల గౌరవ అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని జాషువా అభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## “వీరాచారికి” ఘన నివాళి “కురసం సత్యనారాయణ”

**- పరామర్శించిన గ్రామ పెద్దలు నాయకులు- మాజీ సర్పంచులు..**

అక్షర కలం/ కారేపల్లి:



కారేపల్లి మండలం మాణిక్యారం గుడి తండాకు చెందిన దంతోజి వీరాచారి.(36.సంవత్సరాలు) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు వారి పవిత్రమైన ఆత్మకు శాంతి జరగాలని పేర్కొన్నారు పరామర్శించిన వారిలో.మాజీ సర్పంచులు కుర్సం సత్యనారాయణ, భూక్యా రంగారావు, భూక్య సైదా, ధారావత్ కిసాన్,. గ్రామ.పెద్దలు ఈసాల నాగేశ్వరరావు, కరపటి సీతారాములు, అడప పుల్లారావు, ఈదర కోటేశ్వరావు, లక్ష్మయ్య, గన్యా, బిక్షం, భద్రయ్య వెంకన్న. వారిని ఓదార్చి కుటుంబానికి ధైర్యం చెప్పారు ఈరాచారికి.భార్య కుమార్తె, కుమారుడు, ఉన్నారు వీరాచారి కుటుంబానికి ఎల్లవేళలా ఆదుకుంటామని గ్రామ పెద్దలు మనోధైర్యాన్ని నింపి వీరాచారికి నివాళులర్పించారు.

## “వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు పెంచాలని డివైఎఫ్ఐ డిమాండ్”

అక్షర కలం/ సింగరేణి:



సింగరేణి మండలంలోవితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళల పెన్షన్లు పెంచాలని, అలాగే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా మండల కమిటీ నాయకులు ఈరోజు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అదెర్ల వినయ్‌కుమార్ మాట్లాడుతూ %-% పేద ప్రజల జీవనోపాధి కోసం పెన్షన్లను పెంచి, కొత్త అర్హులకు కూడా మంజూరు చేయాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. లేని యెడల పోరాటాన్ని తీవ్రతరం చేయక తప్పదు” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కార్యదర్శి అదెర్ల వినయ్‌కుమార్, అదెర్ల నాగార్జున, అదెర్ల నాగరాజు, గజ్జల సంపత్, మిట్ట గనుకుల సాంబ, చినుముల కమలాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.డివైఎఫ్ఐ జిల్లా కమిటీ, మండల కమిటీ నాయకులు ఏకమై వినతిపత్రం అందజేశారు.

## ఎనిమిదిఏళ్ల గౌతమ్ ప్రాణాలు కాపాడిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు...సూపర్డెంట్ డాక్టర్ రామకృష్ణ

అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి




స్క్రూ డ్రైవర్ మింగిన, ఏ ఎస్ ఆర్ జిల్లా గన్నవరం గ్రామానికి చెందిన గౌతమ్. ప్రాణాపాయ స్థితిలో భద్రాచలం ఆసుపత్రికి వచ్చిన వైనం.మూడు గంటల శ్రమించి ఆపరేషన్ చేసి గౌతమ్ ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ వైద్యులు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో, ఒక కష్టతరమైన ఆపరేషన్ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా గన్నవరం గ్రామానికి చెందిన గౌతమ్ అనే ఎనిమిది ఏళ్ల బాలుడి ప్రాణాలు కాపాడిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మరియు వైద్యులు, సిబ్బంది.. గన్నవరానికి చెందిన.ఎనిమిదిసంవత్సరాల గౌతమ్









ఆడుకుంటున్న క్రమంలో స్క్రూ డ్రైవర్ మింగడంతో, విపరీతమైన కడుపునొప్పి రావడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికివెనువెంటనేతీసుకురావడంతో ఆ కండిషన్ లో ఉన్న ఆ బాలుడిని పరీక్షించి, వెంటనే స్పందించి సంబంధిత పరీక్షలు నిర్వహించి, పేగులోఇరుక్కుపోయిన ఆరుసెంటీమీటర్ల స్క్రూ డ్రైవర్ ను మూడుగంటల సమయం శ్రమించి తొలగించి భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రామకృష్ణ, మరియు వైద్యులు మరియు సిబ్బంది సహాయంతో విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించి ఆ స్క్రూ డ్రైవర్ ను బయటికి తీసి గౌతమ్ ప్రాణాలు కాపాడారు, లక్షల రూపాయలు ఖర్చు అయ్యే ఆపరేషన్ ఎటువంటి రూపాయి కూడా ఖర్చు కాకుండా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భద్రాచలంలో నిర్వహించిన వైద్యులకు, మరియు సిబ్బందికి బాలుడు కుటుంబ సభ్యులు, మరియు వారి గ్రామస్తులు, కృతజ్ఞతలు తెలుపుకున్నారు.. ఇంతటి మంచి కార్యక్రమానికి పూనుకున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మరియు, వైద్యులు, సిబ్బందికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి...

## మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు

అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి



భద్రాచలం శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో దేశ భవిష్యత్తు అయిన యువతకు మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు, మీ జీవితాన్ని బలి చేసుకోద్దు.. అనే నినాదంతో ఏర్పాటుచేసిన యాంటి డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో భద్రాచలం ఎ ఎస్ పి.విక్రాంత్ కుమార్ సింగ్.ఐ పి ఎస్, మాట్లాడుతూమాదకద్రవ్యాలు – విద్యార్థుల్లో ఆరోగ్యం పై మాత్రమే కాక వారి భవిష్యత్తుపై కూడా ప్రభావం చూపుతాయని, భద్రాచలం మూడు రాష్ట్రాల సరిహద్దుల ప్రాంత%శీ%..లో సులభంగా డ్రగ్స్ లభించడంతో యువత వీటి బారినపడటం బాధాకరమని, నేటి తరం యువత ఇటువంటి విషయాల్లో సినిమా హీరోల నుంచి,ప్రభావితం అవ్వటం విచారించ తగ్గిన విషయమని, విద్యార్థులు కష్టపడి చదివి క్రమశిక్షణతో ఉంటేనే ఉన్నత స్థాయికి వెళ్తారని.. తెలియజేస్తూ.. డ్రగ్స్ తీసుకోవడం మాత్రమే కాదు డ్రగ్స్ దాచుకోవడం కూడా నేరమని అటువంటి వారిపై చట్టబడమైన చర్యలు తీసుకోవడం అని చెప్పడం జరిగింది..

# పర్యావరణాన్ని కాపాడుతున్న గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

## సబ్ కలెక్టర్ శ్రీ మృణాల్ శ్రేష్ట ఐ.ఏ.యస్





ఈరోజు డిగ్రీ కళాశాల ప్రక్కన ఉన్న కరకట్టపై, గ్రీన్ భద్రాద్రి వారి ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ఐ.ఏ.యస్. మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ, ఎటువంటి లాభాపేక్షలేకుండా నిరంతరం మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న గ్రీన్ భద్రాద్రి సంస్థ సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని, మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూఉంటాయనితెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టె లలిత, కోఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, గంగాధర వీరయ్య, బిర్రు సుధాకర్, రామరాజు, సుభాష్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో ప్రజా అవసరాలు గుర్తించాలి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**చిట్యాల: అక్షర కలం, ప్రతినిధి**

గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి వారికి కావలసిన మౌలిక వసతులను కల్పించి సామాజిక స్పృహను చాటాలని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం చిట్యాల మండలంలోని వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం. పి. ఎల్ కంపెనీ యాజమాన్యం లక్ష 50 వేల విలువగల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావాల్సిన ఎక్విప్మెంట్, వైద్య పరికరాలను అందించారు, ఈ కార్యక్రమానికి ఆయన స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజా అవసరాలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కంపెనీ యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులను వెచ్చించాలని అన్నారు, రాష్ట్రం ఏర్పడ్డాక మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని ముందస్తు ప్రణాళిక లేకుండా అనవసర కార్యక్రమాలకు నిధులు వెచ్చించి నేడు అప్పుల ఊబిలో ఉంచిన ఘనత గత ప్రభుత్వ పాలకులదేనని విమర్శించారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఎంపిఎల్ కంపెనీ యాజమాన్యం వైద్యరంగం తో పాటు విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేయాలని గ్రామీణ ప్రాంతాల పాఠశాలల లో మౌలిక వసతులను కల్పించి విద్యార్థుల అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు నియోజ కవర్గాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టాద%శ% అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, సింగల్విండో చైర్మన్ ఎస్సీ తదితరులు పాల్గొన్నారు..




# ఆహారంలో నూనెలు, చెక్కరలు అలాగే ఉప్పు సరిపోను మోతాదులో ఉపయోగించటం ద్వారా ఆరోగ్యంని కాపాడుకోవచ్చు








## జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి

**సూర్యాపేట,సెప్టెంబర్ 18 (అక్షర కలం ):**

పోషణ మాసం 2025 కార్యక్రమంలో భాగంగా పోషకహార లోపం, ఒబేసిటీ గురించి సూర్యాపేట పట్టణం అంబేద్కర్ నగర్ 1 అంగన్వాడి లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజువారి ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు ముఖ్యంగా మునగ ఆకు మనం తీసుకోవడం వలన రక్తహీనత బారిన పడకుండా ఉంటామని,కిషోర్ బాలికలకు తినుభండారాలైన చాక్లెట్స్, బిస్కెట్ మరియు ఇతర నూనెలో అధికంగా వేయించిన వాటికి బదులుగా ప్రతిరోజు పల్లిపట్టి, నువ్వుల లడ్డు ఇవ్వాలని చెప్పారు ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరికి ప్రతినెల బరువులు,ఎత్తులు పరిశీలించి వారి పోషణ స్థాయి ఏ విధంగా ఉందో తల్లిదండ్రులకి తెలుసుకొనేలా చేసి వారి పోషణ లోపంకు గురికాకుండా చూసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువు ద్వారానే అన్ని సాధ్యమవుతాయి





## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ సెప్టెంబర్18 (అక్షర కలం):**





గురువారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల స్టోర్ రూమ్ ను వంటగదిని , పరిసరాలను పరిశీలించారు. అనంతరం భోజనం చేస్తున్న విద్యార్థులతో ఆమె ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థినులు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని, తల్లిదండ్రుల కష్టానికి తగ్గట్టుగా విద్యార్థినిలు సైతం బాగా చదివితే భవిష్యత్తులో సమాజంలో మంచి స్థానంలో ఉంటారని, చదువుతోనే అన్ని సాధ్యమవుతాయని అన్నారు. ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఇంగ్లీష్ వల్ల ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా రాణించవచ్చని అన్నారు. ఆరోగ్యానికి పౌష్టికాహారం తీసుకోవాలని, తప్పనిసరిగా గుడ్లు తినాలని అన్నారు.మినీ గురుకులానికి అప్రోచ్ రోడ్డు కావాలని కోరగా మంజూరు చేశారు. అంతేకాక విద్యార్థులకు ఆట వస్తువులను మంజూరు చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ పెద్దవూర ఎంపీడీవో కార్యాలయంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద చేపట్టిన గృహ నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. శనివారం నాటికి పి ఎం ఆవాస్ యోజన కింద 30% గ్రౌండింగ్ ను పూర్తిచేయాలని ఆదేశించారు.ఆ తర్వాత జిల్లా కలెక్టర్ చలకుర్తి జవహర్ నవోదయ విద్యాలయను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులకు అందిస్తున్న భోజనము, విద్య, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదవడం ద్వారా ఇంటర్మీడియట్ తర్వాత నీట్ వంటి పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించవచ్చని, అలాగే స్పెషలైజేషన్ కోర్సులలో మంచి మార్కులు సాధిస్తే ఆ సబ్జెక్టులో సైతం బాగా రాణించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైబ్రరీని పరిశీలించారు . జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, పెద్దవూర తహసిల్దార్ శాంతి లాల్, ఎంపీడీవో ఉమాదేవి, ఎంఈఓ రాము, ఆర్ ఐ శ్రీనివాస రెడ్డి, పాఠశాలల ప్రిన్సిపాల్స్ , పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులపై కేసు నమోదు ను ముక్తకంఠంతో ఖండించిన అఖిలపక్షం

**టీ న్యూస్ సాంబశివరావు సాక్షి ఎడిటర్ ధనుంజయ్ పై కేసులు ఉపసంహరించుకోవాలి**

**మీడియాపై అణచివేత ధోరణి మానుకోవాలి**

**: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి రంగారావు**

**మీడియాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు: సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు హేమంతరావు**

**అక్రమ కేసులు అనేవి మంచిది కాదు: పువ్వల దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు**

**కేసు ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదు: టియుడబ్ల్యూజే టి జె ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**టి యు డబ్ల్యూ జె టి జె ఎఫ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు ఉద్ఘటన**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ఖమ్మం:యూరియా కొరతతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను కవరేజ్ కోసం వెళ్ళిన ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో సాంబశివరావు,సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి లపై కేసు నమోదు చేయడాన్ని అఖిలపక్ష పార్టీలు ముక్తకంఠంతో ఖండించాయి. తక్షణమే టీ న్యూస్ బృందంపై సాక్షి ఎడిటర్ పై కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులపై అక్రమ కేసుల అంశంపై టీజీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి సమన్వయకర్తగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, బి ఆర్ ఎస్, టీయూడబ్ల్యూజే ఐ సి యు , న్యూడెమోక్రసీ ఇతర ప్రజా సంఘాలను నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లేందుకు వార్త కవరేజ్ కి వెళ్లిన వారి జర్నలిస్టులపై ప్రభుత్వం నిర్బంధాలు కొనసాగించడం తగదన్నారు. టీవీ ఛానల్ ను పత్రికలను భజన మీడియా గా మార్చుకున్నందుకు పాలకవర్గం ఇలాంటి నిర్బంధాలు ప్రయోగిస్తుందని విమర్శలు చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులపై రచయితలపై దాడులు మరింత పెరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను వాస్తవమైన విషయాన్ని వార్తా కథనాలుగా రాస్తే తప్పేంటి అని వారు ప్రశ్నించారు? పాలకవర్గాలు మారిన జర్నలిస్టులపై నిర్బంధాలు యధావిధిగా కొనసాగుతున్నాయని భవిష్యత్తులో జర్నలిస్టులపై కేసు నమోదు చేయాలంటే భయపడేలా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సాంబ, నాగరాజు రాజేష్, సాక్షి ఎడిటర్ ధనుంజయ్ లపై కేసులు ఉపసంహరించుకోకపోతే మరోసారి ప్రత్యక్ష ఆందోళనకు నిర్వహించాలని తీర్మానించారు.

**మీడియాపై అణచివేత ధోరణి మానుకోవాలి: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు**




స్వతంత్రంగా ఎదగాలనే మీడియా ఆలోచన నిర్బంధల ద్వారా లోపర్చుకోవాలని ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని రాష్ట్ర కార్యదర్శి పి .రంగారావు అన్నారు యూరియా వార్తలను వాస్తవమైన విషయాలను కవరేజ్ చేసినందుకు రాజ్య ద్రోహం కేసు నమోదు చేయడం అన్యాయమన్నారు. బిజెపి పాలిత ప్రాంతాలలో జర్నలిస్టులపై దాడులు మరింత పెరిగాయని ప్రస్తుతం కాంగ్రెస్ కూడా అదే అదే ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. కేసును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**మీడియాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు: సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు బి హేమంతరావు**

గత ప్రభుత్వం హయంలో కొనసాగిన నిర్బంధాలే కాంగ్రెస్ హయాంలో కూడా కొనసాగుతున్నాయని సిపిఐ జాతీయ నేత భాగం హేమంత్ రావు అన్నారు. మాకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే కేసులు నమోదు చేస్తామని బెదిరించడం సరికాదన్నారు.బిజెపి పాలిత ప్రాంతంలో దాడులు ఎక్కువయ్యాయని, తెలంగాణలో యూరియా సమస్యను రాసిన నేతలపై రాజ ద్రోహం కేసులు పెట్టడం ప్రజాస్వామ్యం కాదన్నారు.

**అక్రమ కేసులు మంచి సంప్రదాయం కాదు: పువ్వల దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు**

జర్నలిస్టులపై మా ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడదని, ఒకవేళ అక్రమ కేసులు బనాయిస్తే అది మంచి సంప్రదాయం కాదని డిసిసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పి.దుర్గ ప్రసాద్ అన్నారు. గోపవరం లో యూరియా సమస్యను ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెప్పాలని అత్యుత్సాహం తో రైతులను రెచ్చగొట్టినట్టు మా దృష్టికి వచ్చిందని రైతు స్వ హస్తాలతో రాసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్టేషన్లో కేసు నమోదు అయిన విషయం తెలిసిందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న అధికార పార్టీలో ఉన్న జర్నలిస్టుల పక్షానే తమ పార్టీ ఉంటుందని పేర్కొన్నారు.

# గాంధేయవాది కంది సూర్యనారాయణ ఆదర్శప్రాయుడు




**అక్షర కలం ప్రతినిధి: సెప్టెంబర్,18 నలగొండ**



వెనుకబడిన బీసీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గాంధేయవాది కంది సూర్యనారాయణ ఆదర్శపురాయుడని నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకుడు డివి నరేంద్రరావు అన్నారు. రవీంద్ర భారతిలో తెలంగాణ నాయి బ్రాహ్మణ చైతన్య సమితి అధ్యక్షుడు చేర్యాల రాకేష్ ఆధ్వర్యంలో సూర్యనారాయణ దంపతులకు జరిగిన సన్మాన ఉత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 94




సంవత్సరాల వయసులో కూడా యువకులతో పోటీపడుతూ సంఘానికి చేస్తున్న సేవలు ఎనలేనివని అన్నారు. అందరిని సమంగా ప్రేమిస్తూ అవిశ్రాంతంగా శ్రమిస్తూ ఇతరులను ప్రోత్సహించే సహృదయుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సూర్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన విద్యార్థులకు హైదరాబాదులో హాస్టల్ సౌకర్యం ఏర్పాటు చేసి కంప్యూటర్, మహిళలకు కుట్టు శిక్షణ వంటి కార్యక్రమాలు చేస్తే యువత పెడదారిన పోకుండా ఉంటుందని, తద్వారా వారిలో కూడా సేవాభావం ఏర్పడుతుందని అన్నారు. చేర్యాల రాకేష్ సంఘానికి సేవ చేస్తూ అనేక సామాజిక కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పలువురు సూర్యనారాయణ, సుగుణ దంపతులను గజమాలలతో, సన్మాన పత్రాలు, జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ రాపోలు సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రిటైర్డ్ ఆర్డిఓ సూర్యనారాయణ, దేవరకొండ నాగరాజు, చెన్నారం మల్లేష్, వనపట్ల సుబ్బయ్య, గుర్రప్ప, యాక నారాయణ, కొలనుపాక కుమారస్వామి, యాదగిరి, నేలపట్ల చంద్రశేఖర్, నేలపట్ల రమేష్, ముక్త శీను, గాంధీ బాబు, ఎం అనంత దుర్గాప్రసాద్, ఈ శ్రీకాంత్, దుగ్యాల ప్రేమ్ నాథ్, సుధీర్,కంది వెంకట్, హనుమాన్ ప్రసాద్, శ్రీనివాస ప్రసాద్, భజరంగ్ ప్రసాద్, కపిల్ ప్రసాద్, సంధ్య సునంద, మంజుల, మాధవి, కవిత, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# ముసలమడుగులో బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**అక్షర కలం/ వైరా:**



వైరా నియోజకవర్గం ముసలిమడుగు గ్రామంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను లిఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తనిఖీ చేశారు. విద్యార్థినులతో ముచ్చటిస్తూ వారి చదువు, మౌలిక సదుపాయాలు, వైద్య సేవలు, ఆహారపు సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పెంచిన డైట్ ఛార్జీలు సమయానికి వస్తున్నాయని, ప్రభుత్వం నిర్దేశించిన డైట్ మెనూ అమలు చేస్తున్నందుకు విద్యార్థినులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తరగతి గదులు, వంటశాలపై సమీక్ష చేసి, విద్యార్థినులు స్వేచ్ఛగా మంచి వాతావరణంలో అభ్యసించేలా చూడాలని అధ్యాపకులకు డిప్యూటీ సీఎం సూచన చేశారు గురుకులాలు విద్యలో సమానత్వానికి ప్రతీకలని, పేద విద్యార్థుల భవిష్యత్తే.. రాష్ట్ర భవిష్యత్తుగా చూస్తున్నాం. వారి భవిష్యత్తు కోసం ఎంత ఖర్చు చేయడానికైనా సిద్ధమని డిప్యూటీ సీఎం అన్నారు.





# శాస్త్రీయ సామ్యవాదానికి తిరుగులేదు









## అణచివేతకు వ్యతిరేక పోరాటానికి మతం రంగు

## ముస్లిం వ్యతిరేక పోరాటంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ చిత్రీకరణ

## సాయుధ పోరాట స్ఫూర్తితోనే భూసంస్కరణల అమలు

## ఏచూరి స్ఫూర్తితో శాస్త్రీయ సామ్యవాదం కోసం పురోగమిద్దాం..

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభలో సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: శాస్త్రీయ సామ్యవాదానికి తిరుగు లేదని సీపీఐ (ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ అన్నారు. మోడీ, షా, ఆర్ఎస్ఎస్ త్రిశూలంలా వ్యవహరిస్తూ మెజార్టీ ప్రజానీకాన్ని మత ప్రాతిపదికన విభజించాలని చూస్తున్నాయని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని సైతం వక్రీకరించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో రాత్రి నిర్వహించిన ' తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ'లో బేబీ ముఖ్య వక్తగా హాజరయ్యారు. సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సభకు ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరులకు జోహార్లు తెలుపుతూ ఎంఏ బేబీ ప్రసంగించారు. దున్నే వానికి భూమి, భూసంస్కరణల అమలు సాయుధ పోరాట ఫలితం అని తెలిపారు. భూమిని తీవ్ర సమస్యగా చూపింది ఈ పోరాటమేనని చెప్పారు. సాయుధ పోరాట ఫలితంగానే కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో తొలుత భూ సంస్కరణలు అమలు అయ్యాయని, ఆ తర్వాతే దేశవ్యాప్తంగా విస్తరించారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఎక్కడ స్వాతంత్ర్యం కోసం, నైజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడ లేదన్నారు. మోడీ, షాకు మాత్రమే రక్షణ మంత్రిగా వ్యవహరిస్తున్న రాజ్ నాథ్ సింగ్ వీర తెలంగాణ పోరాటానికి మతం రంగు పులుముతున్నారని ఆరోపించారు. ఎర్రజెండా ఉద్యమ కారణంగా... శ్రమజీవుల పోరాట ఫలితంగా తెలంగాణలోని నాటి ఫ్యూడల్ ప్రభుత్వం కూలిందన్నారు. ఎంతో మహత్తర చరిత్ర ఉన్న సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించటం ఎవరి తరం కాదన్నారు. నెహ్రూ ఏ మతాచారం ప్రకారం తనని ఖననం చేయొద్దని, నారాయణ గురు కులం, మతం లేదని అంటే మహాత్మా గాంధీ వర్క్ ఈజ్ వర్షిప్ ( పని దైవంతో సమానం) అన్న విషయాన్ని గుర్తు చేశారు. అన్ని మతాల ప్రజలు సహజీవనం చేస్తున్న దేశంలో ఆర్ఎస్ఎస్ విద్వేషాలను రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలని చూస్తుందన్నారు. గోల్వాల్కర్ 'బంచ్ ఆఫ్ థాట్స్' పుస్తకంలో ముస్లిం, క్రిస్టియన్, కమ్యూనిస్టులను శత్రువులుగా పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో.. పార్టీ 24వ జాతీయ మహాసభల్లో తీసుకున్న నిర్ణయం మేరకు విశాల ప్రాతిపదికన ఎర్రజెండా ఉనికిని విస్తరింప చేయాలని పిలుపునిచ్చారు.

### శ్రామిక వర్గ నేతగా ఏచూరిని గుర్తుపెట్టుకోవాలి..

అద్భుతమైన అసాధారణ శ్రామిక వర్గ నేతగా సీతారాం ఏచూరి ని గుర్తుంచుకోవాలని ఎంఏ బేబీ అన్నారు. ఏచూరితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 14వ పార్టీ జాతీయ కాంగ్రెస్ లో బసవ పున్నయ్య ఇచ్చిన భరోసాతో సీతారాం ఏచూరి శాస్త్రీయ సామ్యవాదానికి తిరుగు లేదనే రీతిలో డ్రాఫ్ నెగ్గేలా చూశారన్నారు. మార్క్స్ , ఎంగిల్స్ 'ప్యారిస్ కమ్యూన్' విఫలం కావచ్చు కానీ ' కమ్యూన్ ఆఫ్ ఇండియా' విఫలం కాదని అణచివేతకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం నిరూపించిందని పేర్కొన్నారు. ప్రముఖ విద్యావేత్త ఐ వీ రమణారావు బేబీ ఉపన్యాసాన్ని తెలుగులోకి అనువదించారు. అంతకుముందు సీతారాం ఏచూరి పై నవతెలంగాణ, ప్రజాశక్తి ప్రచురించిన ' ఓ సోషలిస్ట్ ఆచరణ పథం' పుస్తకాన్ని బేబీ ఆవిష్కరించారు. పార్టీ రాజకీయ విద్యా విభాగం సభ్యులు 'తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం' జ్ఞాపికను బేబీకి అందజేశారు.

### సాయుధ పోరాట వక్రీకరణ సాధ్యం కాదు: తమ్మినేని

బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎంత ప్రయత్నించినా తెలంగాణ సాయుధ పోరాట వక్రీకరణ సాధ్యం కాదని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీని ఆయా పార్టీలు విద్రోహ దినం, విలీన దినం, విమోచన దినంగా పేర్కొంటున్నాయి అన్నారు. ఎవరెలా చెప్పినా సాయుధ పోరాటం ఎర్ర జెండా పోరాటం తప్ప మరి ఏదీ కాదన్నారు. నెహ్రూ సైన్యం కమ్యూనిస్టులను బలిగొనేందుకు వచ్చింది తప్ప నిజామును లొంగ తీసుకునేందుకు కాదన్నారు. ఒకవేళ లొంగ తీసుకునేందుకు వస్తే రాజ్ ప్రముఖ్ హెూదా ఇచ్చేది కాదన్నారు. రూ. లక్షల విలువైన భరణాలు ప్రసాదించేది కాదని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా 3,000 గ్రామాలకు విముక్తి లభించిందని తెలిపారు. నెహ్రూ సైన్యాలు 4000 మంది కమ్యూనిస్టులను పొట్టన పెట్టుకున్న విషయాన్ని గుర్తు చేశారు. సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న తీరును 'ఏనుగు – గుడ్డివాళ్ల' కథ ద్వారా వివరించారు. తెలంగాణలో ఎర్రజెండా ఎగురుతుంది అనే ఉద్దేశంతోనే నెహ్రూ సైన్యాలను పంపించినట్లు తెలిపారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, బుగ్గ వీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రమ్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎం. సుబ్బారావు, చింతలచెరువు కోటేశ్వరరావు, పి. సోమయ్య, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పార్టీ నాయకులు మాదినేని రమేష్, బండి పద్మ, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, మడుపల్లి గోపాలరావు, శీలం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు సదానందం నేతృత్వంలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన 'సాయుధ రైతాంగ పోరాట గీతాలు' ఆకట్టుకున్నాయి.

# అడవులను పెంచుతూ, వనసందనను ప్రతి ఒక్కరూ కాపాడాలి...

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు


## సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు

## సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి డీఎంఎఫ్టీ నిధులు

## నీలాద్రి అర్బన్ పార్క్ లో పలు అభివృద్ధి పనులు, అటవీశాఖ మీటింగ్ హాల్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**అక్షర కలం/ సత్తుపల్లి :**

సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల




మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, గురువారం సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్



లింక్ ఫెన్సింగ్, ఎకోఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను జిల్లా కలెక్టర్



అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమా నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ లతో కలిసి ప్రారంభించారు. బ్యాటరీ అపరేటెడ్ వెహికల్ లో కలెక్టర్ ను ప్రక్కన కూర్చోపెట్టుకొని మంత్రి డ్రైవింగ్ చేస్తూ పార్క్ మొత్తం వీక్షించారు. తర్వాత సత్తుపల్లి ఖమ్మం ప్రధాన రోడ్డులోని అటవీశాఖ డివిజన్ కార్యాలయం నందు అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగూచ్ఛం ఉంచి నివాళులు అర్పించి మొక్కను నాటారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పోడియంను ప్రారంభించారు. అనంతరం అటవీశాఖ సత్తుపల్లి కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం అటవీ సిబ్బందికి రక్షణ పరికరాలు, మొబైల్ ఫోన్ లను మంత్రి అందజేశారు.

. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ సుందరీకరణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల హృదయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు. బేతుపల్లి హై లెవెల్ కెనాల్, వేంసూరు ఎత్తిపోతల పథకం వంటి కొన్ని అభివృద్ధి పనులను భగవంతుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పూర్తిచేసే అవకాశం సత్తుపల్లి ప్రజలు తనకు అందించారని మంత్రి తెలిపారు. రాజకీయాల, పార్టీలకతీతంగా సత్తుపల్లి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే లైన్, నీటి పారుదల సౌకర్యం కల్పన అభివృద్ధి పనులు జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి గౌరవం కాపాడే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలని అన్నారు. నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు తయారు చేస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. సత్తుపల్లిలో జరిగే పని రాష్ట్రమంతా విస్తరించేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న చెరువు, బడి, కళాశాల, రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక పరిస్థితులకు ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. సింగరేణి వల్ల సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో ఉత్పన్నమయ్యే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ నష్టపోయిన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా సంబంధిత శాఖ మంత్రి, సింగరేణి ఎండితో చర్చిస్తామని, దీనికి అనుగుణంగా సమగ్ర రిపోర్టు తయారు చేయాలని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద యాతాలకుంట టన్నెల్, ఇతర పనులు పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేస్తే రాబోయే జూన్ నాటికి గోదావరి జలాలను తీసుకుని వస్తానని మంత్రి తెలిపారు. వేంసూరు మండలానికి కృష్ణ జలాలతో పాటు గోదావరి జలాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో కల్లూరు గూడెంలో మరో ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట ఉత్పత్తి పెరిగేందుకు తెనే టీగలను పెంచాలని అన్నారు. చిన్నపిల్లలు ఆకర్షితులయ్యే విధంగా జంతువులు, ఇతర వసతులను పార్కులో ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన పూర్తి సహాయ, సహకారం ప్రభుత్వం తరపున అందిస్తామని అన్నారు. మొక్కల పెంపకం ప్రణాళిక ప్రకారం చేయాలని, రోడ్ల విస్తరణ ప్రణాళికలు ఉన్న ప్రదేశాలలో రోడ్లకు కొంత దూరంలో మొక్కలు పెట్టాలని, కరెంట్ తీగలు క్రింద ఎటువంటి మొక్కలు పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు.

# పెండింగ్ లో ఉన్న సదరం కేసులను వచ్చే నెలలోపు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ, సెప్టెంబర్ 18 (అక్షర కలం ):**

గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరాన్ని సందర్శించారు. సదరం క్యాంపు లను ఆసుపత్రిలోని పాత భవనంలో నిర్వహిస్తుండగా, నూతన భవనంలోకి మార్చాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అయితే కొత్త భవనానికి సంబంధించిన పార్టీషన్ ,ఎలివేషన్ పనులవల్ల శిబిరం మార్పు సాధ్యమా కాలేదని డిఆర్ డి ఓ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పాత భవనంలోని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొత్త భవనంలో సదరం క్యాంపుల నిర్వహణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక పెండింగ్ లో ఉన్న 2564 సదరం దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల నాటికి క్యాంపుల నిర్వహన,పరిష్కారం పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. జి జి హెచ్ డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ నగేష్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య , వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ సెప్టెంబర్ 18 (అక్షరకలం ):**



నల్గొండ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మీడియా మిత్రులతో చిట్ చాట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ....వైద్య రంగానికి ప్రభుత్వం ప్రతి ఏటా దాదాపు 1200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. అలాగే ఆరోగ్య శ్రీ, %జవీ=ఖీ% పథకాలపై మరోసారి సమీక్ష నిర్వహించాలి . గతంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య వసతులు తక్కువగా ఉండటం కారణంగా పేదలకు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స కోసం ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేసారు. కానీ నేడు తెలంగాణలోని 32 జిల్లాల్లో ప్రభుత్వ హాస్పిటల్స్ నిర్మించడం జరుగుతుంది. అలాగే హైదరాబాద్ పట్టణంలో మరో నాలుగు పెద్ద ప్రభుత్వ హాస్పిటల్స్ నిర్మాణంలో ఉన్నవి . ఈ ప్రభుత్వ హాస్పిటల్స్ ని అభివృద్ధి చేసి , ఆయా హాస్పిటల్స్ లో పని చేసే డాక్టర్స్ కి ప్రోత్సహకాలు ఇచ్చి మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను . హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లా కేంద్రాల్లోని హాస్పిటల్స్ ని బలోపేతం చేయాలి . ప్రైవేట్ హాస్పిటల్ కి ఆరోగ్యశ్రీ నిధులను ఇవ్వాల్సిన అవసరం అప్పుడు ఉండదన్నారు...ఆరోగ్యశ్రీ , నిధులను ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడానికి వినియోగిస్తే బాగుంటుంది అని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు...ఫీజు రియంబర్స్ మెంట్ విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ స్కూల్ లు , కాలేజిలు , ప్రభుత్వ విద్యాసంస్థలు మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు...ప్రభుత్వ హాస్పిటల్స్ లో , ప్రభుత్వ విద్య సంస్థలలో పని చేసే ఉద్యోగులు బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాలను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేస్తుమన్నాను.

# మారణించిన హెడ్ కానిస్టేబుల్ కు నివాళులు అర్పించిన పోలీసులు

**అక్షర కలం/ కారేపల్లి:**



కారేపల్లి పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు నిర్వహిస్తూ... ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై హైదరాబాద్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ ఇస్లావత్ శివ గురువారం ఉదయం మరణించారు. ఈ నేపథ్యంలో మృతదేహాన్ని మృతిని స్వగ్రామమైన రాజేశ్వరపూరం కు తరలించారు. మరణ వార్త తెలుసుకున్న తెలుసుకున్న కారేపల్లి ఎస్సై గోపి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, తోటి పోలీసు సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన






**అక్షర కలం/ పాలేరు:**

తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా గురువారం మూడు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.కుక్కల తండా గ్రామంలో రూ. 3. 50 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్ నిర్మాణానికి, రూ. 25 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మేడిదపల్లి గ్రామంలో రూ. 12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, రూ. 20 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా తిమ్మక్కపేట గ్రామంలో రూ. 3. 68 కోట్లతో బీటీ రోడ్, రూ. 10 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజల సౌకర్యం, గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల నిర్మాణం ద్వారా గ్రామస్తుల జీవితాలను మరింత సులభతరం చేయడం తమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమాలు అనేక మంది ప్రజలకు నేరుగా లాభం చేకూరుస్తాయని మంత్రి తెలిపారు.

# రేషన్ దందాను ఆపేవారులేరా..



**-దర్జాగా సాగుతున్న రేషన్ దందా**

**-పేదల నోటి కూడుతో వ్యాపారం**

**- రేషన్ దందాకు అడ్డుకట్ట లేనట్టేనా..?**

**అక్షర కలం/ సత్తుపల్లి:**

సత్తుపల్లి: పేదల నోటి కూడును కొల్లగెట్టి చేసే రేషన్ దందాకు అడ్డుకట్ట వేసే నాధుడే లేడని పేద ప్రజలు ఆరోపిస్తున్నారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని అందిస్తూ నూతన పోకడలకు పోతూ సన్న బియ్యం సైతం అందిస్తుంటే అక్రమార్కులు మాత్రం ఏది పట్టనట్లు వ్యవహరిస్తూ రేషన్ దందాకు తెరలేపుతున్నారు.

ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ పేదల బియ్యంతో వ్యాపారం చేసే అక్రమార్కుల ఆగడాలకు మాత్రం అడ్డుకట్ట వేసేందుకు అధికారులు ఏ చర్యలు తీసుకోలేక పోతున్నారని పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలించినా.. అమ్మినా.. పీడీయాక్టు పెడతామని అధికారులు హెచ్చరిస్తున్నప్పటికి అక్రమార్కులు మాత్రం ఏమి పట్టనట్లు దర్జాగా రేషన్ దందాకు పాల్పడటం అధికారులు మామూళ్ల మత్తులో మునుగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సత్తుపల్లి నియోజకవర్గంలో మూడు మండలాల్లో అర్ధరాత్రి వేళల్లో బోలెరోలు, వ్యాన్ లతో లోడ్ చేసుకొని ఏదో ఒక గ్రామంలో డంపు చేసి అక్కడ నుండి మిల్లర్లకు తరలిస్తున్నట్టు ఆరోపణలు వార్తలు వినిపిస్తున్నాయి. ఎవరో ఒకరు ఫిర్యాదు చేస్తే తప్ప అధికారులు మాత్రం పట్టించుకొనే పరిస్థితి లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా ఫిర్యాదు చేస్తే తూ తూ మంత్రంగా.. తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారని పేద ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పేద ప్రజలు కోరుతున్నారు.

# "ట్విట్టర్ టిల్లు ...! ముందు నీ ఇంటిని... పార్టీని చక్కబెట్టుకో!!"



**- కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్**

**- "మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావో... ఇండియాలో ఉంటావో తెలీదు" అంటూ సెటైర్లు**

**- "జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో దమ్ముంటే సత్తా చూపించు" అని సవాల్**



**అక్షర కలం/ పాలేరు:**

ఏదులాపురం మున్సిపాలిటీ : "నీకు విజన్ ఉందా? నీ నాన్నకు ఉందా తెలుసుకో కేటీఆర్ ... ముందు నీ ఇంటిని, నీ పార్టీని చక్కబెట్టుకో... మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావా... ఇండియాలో ఉంటావా అన్నది కూడా రాష్ట్ర ప్రజలకు సందేహమే. దమ్ముంటే రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపించండి" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేటీఆర్ కు సవాల్ విసిరారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 80కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరగా వారికి మంత్రి స్వయంగా కండువా కప్పి ఆహ్వానం పలికారు.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాటు ప్రజల కలలను ఛిద్రము చేసిందని మండిపడ్డారు. వారి హయంలో "ఒకే ఒక లక్ష ఇళు ప్రతి సంవత్సరం కట్టివుంటే, పది లక్షల పేద కుటుంబాలకు గృహాలు అందేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లలో మునిగిపోయింది. పాము కొర్రల్లో విషం పెట్టుకున్నట్టే, వీరంతా ఒళ్ళంతా విషం నింపుకుని తిరుగుతున్నారని" ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు గట్టి బుద్ధి చెప్తారని, అసెంబ్లీ , లోక్ సభ ఎన్నికల్లోనే ప్రజలు వారిని పక్కన పెట్టేశారని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ వచ్చాక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, టీపీసీసీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, బొర్రా రాజశేఖర్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, కళ్ళెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, ప్రతాపనేని రఘు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి, భుజంగ రెడ్డి, వీరా రెడ్డి, భాస్కర్ నాయక్, ప్రద్యుమ్న చారి, సంగయ్య, వెంకటనారాయణ, తోట వీరభద్రం, కర్లపూడి భద్రకాళి, బానోత్ దివ్య, బానోత్ హరి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955